గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరమునకు	రు. 7/-
అర్ధ సంవత్సరమునకు	రు. 14/-
మూడు నెలలకు	రు. 7/-
ఒక పత్రిక వెల	7 నయా పైసలు

మూడు నెలలకు తక్కువ కాలమునకు చందాతీసికొనబడదు.

మే నే జ రు
గోలకొండ పత్రిక.

సంపుటం 12 సంచిక 178

రిజిష్టర్ నం. ఇ 49 స్థాపిత 1929

గోలకొండపత్రిక

6-7-1959 హైదరాబాద్ సోమవారం

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డిఎం.ఏ.

4 పేజీలు 7 నయాపైసలు

ఫణులాలీ ఆరోగ్యం మెరుగవుతున్నది

పిల్లాంగ్ అజైల్ : శుక్రవారంనాడు ఆకస్మాత్తుగా గుండె పోటుకు గురిఅయి స్మృతిని కోల్పోయిన అస్సాంగవర్నర్ సయ్యద్ ఫణులాలీ పరిస్థితి నేడు మరింత మెరుగుగా ఉందని డాక్టర్ లు చెప్పారు. గత రాత్రి ఆయనకు స్పృహ వచ్చింది. నేడు పగలంతా ఆయన బాగానే ఉన్నారు. ప్రమాదస్థితి ఇంకా పూర్తిగా తప్పలేదుగాని గవర్నర్ పరిస్థితి మెరుగ్గా ఉందనీ ఆయన స్పృహలోనే ఉన్నారనీ మానసికంగా కూడా జాగ్రదవస్థలోనే ఉన్నారనీ డాక్టర్లు వివరించారు.

101050

కేరళశాసనసభనుండి పి.ఎస్.పి.సభ్యుల రాజీనామా నిర్ణయం

పాకిస్తాన్‌కు ఒక్క పైసైనా ఇవ్వరాదు

కాల్వల నిర్మాణానికి ఇవ్వాల్సివచ్చే ధనాన్ని అది ఇవ్వాల్సిన అప్పుక్రింద జమచేయాలని జనసంఘ తీర్మానం

పూనా, జులై 6

కాలువ నీటి వ్యవహారంపై ఇండియా - పాకిస్థాన్‌ల మధ్య ఏదైనా ఒప్పందం అంటూ కుదిరితే అది ఇప్పటికీ పాకిస్థాన్‌కు ఇవ్వబడుతున్న నదీ జలాల్ని తక్షణం భారతదేశ ప్రయోజనాలకై మళ్ళించడానికి ఉద్దేశించబడాలని నేడు భారతీయ జనసంఘం కేంద్ర కార్యవర్గం సమావేశమై తీర్మానించింది.

పాకిస్థాన్ సొంత బాధ్యతపైనే తమ కాల్వలు నిర్మించుకోవాలిగాని భారతదేశం పాకిస్థాన్‌కు యిందుకై ఏమీ ఇవ్వరాదనికూడా భారతీయ జనసంఘం కోరింది. ఒకవేళ పాకిస్థాన్ కాల్వల నిర్మాణపు ఖర్చు ఇండియాయే భరించాలని నిర్ణీతమైతే ఇండియాకు పాకిస్థాన్ తీర్చవలసిన అప్పుక్రింద అమొత్తాన్ని జమకట్టవలయాలనీ తీర్మానంలో మాట్లాడబడింది.

దేశవిభజనవల్ల సింధునదీ మైదానానికెదురు 80 శాతం పాగుప్రాంతం పాకిస్థాన్‌కు వెళ్ళింది. 18 కాల్వలు మాత్రమే పాకిస్థాన్ తూర్పు పంజాబులకై ఇండియాకు వచ్చాయి. తూర్పుపంజాబులోని సట్లెజ్ బియాస్ రావి నదుల్ని పూర్తిగా వినియోగించదలుచుకోగా పాకిస్థాన్ మొర్రపెట్టింది. ఇది అక్రమం పైగా పాకిస్థాన్‌పట్ల పాసుభూతి విధానం మూలముగా కాల్వనీటి సమస్యను ఇండియాయే ఒక వివాదంగా మార్చి ప్రపంచ న్యాయస్థాన నిర్ణయానికి అప్పగించవలసిందిగా తీర్మానంలో ప్రస్తావించబడింది.

రు. 500 ల విలువగల నగల అపహరణ

కోసిగి తాలూకాలోని ఒక గ్రామంలో ఎత్తైజుపోలీసులుగా నటించి

హైదరాబాద్, జులై 5

మహబూబ్‌నగర్ జిల్లా కోసిగి తాలూకాలోని లాల్‌చర్లగ్రామంలో బుగ్గన్న అనువాడని ఇంట దాదాపు డజనుమంది తాము ఎక్సయిజు పోలీసులమని చెప్పి ప్రవేశించి దొంగసారాయిని వెదకుచున్నట్లునటించి దౌర్జన్యముగా ఇంటిఆడవారిపైగల రు.500ల విలువగలే బంగారు నగలను అపహరించారు. జిల్లా పోలీసులు ఈ సంఘటనపై దర్యాప్తు ప్రారంభించారు.

అస్సాం రాష్ట్రంలో ఎరదల ఉధృతం

కొద్దిగా తగ్గుదల

గౌహతి, జులై 5

వరదలు క్రమేపీ ఉత్తర కామరూప్ బాగపేట ప్రాంతాలలో తగ్గుముఖం పట్టినవి- అయితే పల్లపు ప్రదేశాల్లో నీరు యింకా తగ్గలేదు- ఇంతవరకూ వరద బాధితులకు ఆహారం మందులూ పరపరా చేసే విమానాలు నిలిపివేయబడ్డాయి- రాష్ట్ర ప్రభుత్వ ఆర్థికమంత్రి శ్రీ ఫఖరుద్దీన్ అలీ అహ్మద్ నేడు అత్యవసరంగా గౌహతికి పిల్లాంగ్ నుంచి వచ్చారు. ఇచటి స్థానిక అధికారులతో వరద బాధితులకు ఇవ్వాల్సిన వత్తర సహాయము గురించి మాట్లాడారు.

రేపు యిచట అధికార అనధికార వర్గాలు కలసి మీటింగు జరుపుతాయి. ఈసమావేశం రాష్ట్ర ఆరోగ్య మంత్రి అధ్యక్షతన జరుగుతుంది. గతంనుంచే యిక్కడ హెల్తు డిపార్టుమెంటు పని చేస్తూవుంది. ఇంకా అత్యవసరమైన చర్యలు తీసుకోబడతాయి అంటున్నారు అధికారులు ప్రజలకుండా.

కరాచీలో అధికవర్షాలు

12 మంది మరణం, దాదాపు వందమందికి గాయాలు

కరాచీ, జులై 5

గత మూడు రోజులుగా కురిసిన అధిక వర్షాల వలన కరాచీలో 12 మంది చనిపోయారు. దాదాపు వంద మంది గాయపడినారు. గడచిన 48 గంటలలోగా ఇక్కడ 7 అంగుళాల వర్షం కురిసినది. ఈవర్షాల వలన కలిగిన మరణాలలో అయిదు వరద నీటిలో మునుగుట వల్ల. మాలీర్ నదిలో ఒక మోటారుకారు కొట్టుకొనిపోయి అందున్న ఒకరు మరణించారు- కరాచీ విమానాశ్రయానికి సమీపంలో గల పోస్టాఫీసువద్ద అయిదు అడుగులలోతు నీరుకలదు

భారతదేశంలో వాణిజ్య విమానాల తయారీ

డచ్ సంస్థ ఆయత్తం

న్యూఢిల్లీ, జులై 5

డచ్‌లోటాల స్థానే వాణిజ్య విమానాలను సామాన్యుల మోసే విమానాలను మనదేశంలో తయారు చేయడానికై ఒక డచ్ సంస్థ భారత ప్రభుత్వంతో సహకరించనున్నది. ఈవిమానాల ఉత్పత్తికి విదేశీ మారకం ఏమీ అవసరము ఉండదనీ, భారతదేశంనుండి తమకు రావలసిన రాయల్టికి మారుగా మాంగనీస్ ఖనిజం ఎగుమతిచేస్తేచాలు నని డచ్ సంస్థ డైరెక్టర్ ఎస్. కె ఎల్. డిఫెన్ తెలిపారు. కమర్షియల్ తైరక్లు మరియు సైటర్ ల్ ఉత్పత్తికై ఫ్యాక్టరీల స్థాపనకు సుమారు 4 మిలియన్‌ల పౌండ్ స్టర్లింగ్ కావాలి- ఒక్కొక్క విమానం ఖరీదు 170 వేల పౌండ్లు ఉండగలదు

జులై 9 న "విమోచనయాత్ర"

రాష్ట్రపతికి ఛార్జిషీటు సమర్పణకై శ్రీశంకర్ ఢిల్లీ ప్రయాణం

నెహ్రూ కాశ్మీర్‌నుండి వచ్చిన తర్వాతనే కేంద్రం చర్య

త్రివేంద్రం, జులై 5

కేరళ శాసనసభలోను, ప్రభుత్వ కమిటీలందుగల ప్రజా సోషలిస్టు సభ్యులందరూ రాజీనామాలివ్వాలని పి. ఎస్. పి. కేరళ కమిటీ నేడు నిర్ణయించింది కమ్యూనిస్టు ప్రభుత్వ పరిపాలనను స్తంభింపజేయడానికి ఉద్దేశించిన యీ ప్రథమ చర్యకు తేదీ నిర్ణయించబడలేదు.

విమోచన సమర సమితికూడా నేడిక్కడ సమావేశమై 9వ తేదీనుండి పికెటింగ్‌ను ఉధృత పరచాలనీ నాడే అంకమాలీ నుండి అక్కడి కాల్పుల్లో మరణించిన 7 గురికి చిహ్నంగా ఏడు జ్యోతులతో త్రివేంద్రంలోని రాజభవనానికి యాత్ర జరుపాలని తీర్మానించింది,

కేరళ ప్రభుత్వంపై ఛార్జిషీటును రేపు రాష్ట్రపతి డా॥ ప్రసాద్ కు అందజేసేందుకై కె.పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ ఆర్. శంకర్ నేడు ఢిల్లీకి బయలుదేరి వెళ్ళారు.

ఛార్జిషీటు 9 అనుబంధాలతో 56 పేజీలుంది- ఢిల్లీ చేరిన వెంటనే శ్రీ శంకర్ దాన్ని రాష్ట్రపతికి సమర్పించి, కాంగ్రెసు అగ్రనాయకుల్ని కలుస్తారు-

అల్వాయిలో కేరళ కార్యవర్గం. చర్యా సమితి కలిసి సమావేశమయి రాజీనామా నిర్ణయం గైకొన్న ప్రజా సోషలిస్టు పార్టీకి కేరళ శాసనసభలో 9 స్థానాలున్నాయి- 127 స్థానాలు గల కేరళ అసెంబ్లీలో కాంగ్రెసు 43, ముస్లిం లీగ్ 8, స్వతంత్రులు 2, కమ్యూనిస్టులు, కమ్యూనిస్టు బలపరుచున్న స్వతంత్రులు 65 ఉన్నారు.

కేరళలో క్రిస్టియన్ల రక్షణకై చర్యలు తీసుకోవలసిందిగా గవర్నర్ డా॥ బి. రామకృష్ణరావును కోరుతూ త్రివేంద్రం అర్జిలిరీ బిషప్ ఒక దరఖాస్తు పంపారు.

విమోచన సమర సమితి యాత్ర

విమోచన సమర సమితి 9వ తేదీన తలపెట్టిన విమోచన యాత్రకు శ్రీ మన్నాత్ పద్మనాభన్ నాయకత్వం వహిస్తారు- ఈ యాత్రా దళం జులై 15 కు త్రివేంద్రం చేరుతుంది. మృతులకు చిహ్నంగా జ్యోతులు పూని వుల్లువిల, కూచువేలి, తెరియ తరలనుండికూడా యాత్ర దళాలు వచ్చి అక్కడ చేర్తాయి వీరంతా రాజభవన్‌కు వెళ్ళి కమ్యూనిస్టు మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేయాలని కోరుతూ గవర్నరుకు మెమొరాండం సమర్పిస్తారు- శ్రీ పద్మనాభన్ తరువాత కేరళలో వివిధ ప్రాంతాలలో పర్యటించి ఆవిమ్మట ఒక వారం రోజులు తెలంగాణా, మధ్యాసులోంబాయి, ఢిల్లీలలోకూడా పర్యటించనున్నారు.

కేరళ ప్రజాసోషలిస్టు పార్టీకూడా ఇకముందు ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేసి, పి-ఎస్-పి- నాయకులు అరెస్టు కావాలని తీర్మానించింది- తెరియతరా జాల్పుల్లో మృతులకు తోవోర్లర్పించబడ్డాయి.

కాంగ్రెసు కేంద్ర పార్లమెంటరీ బోర్డు పరిశీలన

న్యూఢిల్లీ, జులై 5: ఈవేళకూడా కాంగ్రెసు కేంద్ర పార్లమెంటరీబోర్డు హోంమంత్రి శ్రీ పంత్ ఇంట సమావేశమై కేరళసమస్యను పరిశీలించింది కె. వి. సి సి- అధ్యక్షుడు శ్రీశంకర్ రేపు రాష్ట్రపతికి సమర్పించే ఛార్జిషీటు వివరాలకై వీరు ఎదురుచూస్తున్నారు. కేరళ ప్రభుత్వం రాజ్యాంగాన్ని, కేరళ మంత్రులు తమ ప్రమాణాలను ఉల్లంఘించారని ప్రధానంగా ఛార్జిషీటులో ఆరోపించబడుతుందనుకుంటున్నారు.

ఛార్జిషీటురేపే కేంద్ర ప్రభుత్వానికి అధికారికంగా కేరళ సమస్య పరిశీలనకు వచ్చినట్లే. ఛార్జిషీటు ప్రతి రేపే కేరళ గవర్నరుకు ప్రతి పక్ష నాయకుడు పి టి చాకో అందజేస్తారు, గవర్నర్ నివేదికకూడా కేంద్రానికి అందుతుంది-

జులై 6వ కాశ్మీర్‌కు విశ్రాంతికై వెళ్ళనున్న ప్రధాని శ్రీ నెహ్రూ కేరళ పరిస్థితి పిలిచి అవసరమైతే చారంరోజులు ఉండకుండానే తిరిగి రావచ్చు- అనలాయన 19వ తారీఖు. ఆయన వచ్చిన తర్వాతనే కేంద్రం తీసుకొనే చర్య నిర్ధారితమౌతుంది. జులై 7వ శ్రీ నెహ్రూ విలింగ్టన్‌లో కేంద్రంమీద కాంగ్రెసు నాయకత్వంమీద కమ్యూనిస్టులు జరిపిన ఆరోపణలను ప్రస్తావిస్తారని తెలుస్తున్నది.

కేరళ ఉద్యమం

తిరుచూర్, జులై 5: ఉద్యమ సందర్భంగా నేడు తిరుచూరులో మహిళలు బాలికలు ప్రదర్శనలు జరిపారు- తరువాత జరిగిన బహిరంగసభలో కమ్యూనిస్టు వ్యతిరేక ఫ్రంట్ నాయకుడు శ్రీ వడక్కన్ యీ ఉద్యమం కమ్యూనిస్టేతరులందరిదీనీ అని ప్రతిపక్షాలు తమ సమైక్యతతో ఎన్నికల్లో కమ్యూనిస్టుల్ని ఓడించవచ్చునని అన్నారు.

క్విలన్‌లో నేడు సెలవు కనుక పికెటింగ్ జరుగలేదు. రెండు బస్సుల్ని మాత్రం కొంచరు ఆపి ట్యూబులనుండి గాలి విప్పివేసి పోలీసులు రాగానే పారిపోయారట

కేరళలో మహిళల ఆందోళన

నలుగురికి శిక్షలు

కొట్టాయం, జులై 4

కేరళ విమోచన సమర సమితి-వనితా విభాగానికి చెందిన శ్రీమతి లక్ష్మీకుట్టిఅమ్మ, మరియు విమోచన సమరసమితి అధ్యక్షుడయిన శ్రీ మన్నాత్ పద్మనాభన్ కుమార్తె మరి ఎనిమిదిమంది స్త్రీలు వెంగవాశెరి పాఠశాల విద్యా కార్యాలయం ముందు పికెటింగుచేసిన సందర్భంగా నిర్బంధంలోకి తీసుకోబడ్డారని తెలుస్తున్నది.

లక్ష్మీకుట్టియమ్మతో సహా ఎల్లురు కోర్టులో విచారించబడి 5 దినముల శిక్షవేయబడిరి మిగతా ఆరుగురూ విడిచిపెట్టారు.

సమితి కార్యాలయంనుండి స్థానిక విద్యాకార్యాలయం వరకు తొలుత మహిళల ఊరేగింపు ఒకటి తీసుకొనబడినది. శ్రీమతి మన్నాత్ పద్మనాభన్ ఈ ఊరేగింపు దారుల సమావేశంలో ప్రసంగించినది.

పి.ఎస్.పి. కార్యకర్త మృతి

తిరువేంద్రం, జులై 5

తిరువేంద్రం జిల్లా అత్తింగల్ అవేగ్రామంలో పబరిజిస్ట్రారు ఆఫీసు ముందు పికెటింగ్ చేసినందుకు కొంతకాలంగా జైలుశిక్షను అనుభవిస్తున్న ఆర్ వేలాయుధన్ నేటి ఉదయం జన

తూర్పు పాకిస్థాన్‌లో 700 పోలీసు ఉద్యోగులకు శిక్షలు

రాష్ట్ర స్క్రీనింగ్ కమిటి సిఫారసులపై

ఢాకా, జులై 5

ఈ సంవత్సరపు తొలి భాగంలో రాష్ట్ర ప్రభుత్వంచే ఏర్పరచబడిన స్క్రీనింగ్ కమిటి సిఫారసులపై తూర్పు పాకిస్థాన్ పోలీస్‌లో దాదాపు 700 మందికి వివిధ శిక్షలు వేయబడినవి-

శిక్షలకు పాత్రులైనవారు 122 మంది సబ్ ఇన్‌స్పెక్టర్లు, ఇద్దరుసార్జెంట్లు, 74 మంది అసిస్టెంటు సబ్ ఇన్‌స్పెక్టర్లు 13 మంది హెడ్ కానిస్టేబుల్‌లు, 448 మంది కానిస్టేబుల్‌లు- వీరంతా అసమర్థత అవినీతి వేరాలకు శిక్షింపబడినారు, 24 మంది కానిస్టేబుల్‌లు ఉద్యోగాల నుండి తీసివేయబడినారు- 10 మంది సబ్ ఇన్‌స్పెక్టర్లు, 13 మంది హెడ్ కానిస్టేబుల్‌లు పోడా తగ్గించబడినారు.

దేశరక్షణకు సర్వదా సంసిద్ధమే

రక్షణమంత్రి వి-కె- కృష్ణమీనన్ వివరణ

చక్రిదార్పి, జులై 5

కేంద్ర రక్షణమంత్రి వి- కె. కృష్ణమీనన్ ఇక్కడ మాజీ సైనికుల ర్యాలీలో ప్రసంగిస్తూ భారతదేశం ఎట్టి పరిస్థితులలో నయినా తన్ను తాను రక్షించుకోవడానికి సిద్ధమేనని మనంకనబరుస్తున్న ఓటిమినిగూర్చి ఎవరూ తప్పు అర్థంచేసుకోనవసరం లేదని అన్నారు. "అయితే మనం యుద్ధాన్ని కోరడం లేదు- కాని యుద్ధంలోకి మనము ఈడుస్తే దానికి మనం సంసిద్ధమే. మనం ఇంకొకరికై చేయిఎత్తం.మనపై చేయి ఎత్తినవారిని అణచి వేయగలం" అని వివరించారు.

మనదేశపు సైనికబలాన్ని గూర్చి వివరాలకు పోవలసిన అవసరంలేదు. మనదేశాన్ని సైన్యం ఒక్కటే రక్షించడం లేదు. ప్రజాశక్తి దృఢ నిశ్చయమే మనకు పెట్టనికోట"అని శ్రీ మీనన్ అన్నారు.

ఐదు కమ్యూనిస్టు విమానాలకూల్చివేత

ఫార్మోజా జలసంధిలో మట్టుదీవుల వద్ద క్యుమింగ్‌టాంగ్ విమానాల యుద్ధం

తైపే, జులై 5

ఫార్మోజా జలసంధిలో క్యుమింగ్‌టాంగ్ పరిరక్షణలోగల మట్టు దీవులకు దక్షిణంగా ఈవేళ జరిగిన విమాన యుద్ధంలో క్యుమింగ్‌టాంగ్ దళాలకు చెందిన ఎఫ్-86సబ్‌సోనిక్ విమానాలు వాలుగు కమ్యూనిస్టు మిగ్-17 విమానాల్ని కూల్చివేసినట్లు క్యుమింగ్‌టాంగ్ రక్షణశాఖ ప్రకటించింది.

క్యుమింగ్‌టాంగ్ విమానాలు మామూలు గస్తీ చర్యపై ఉండగా 12 కమ్యూనిస్టు విమానాలు వాటికి ఎదురు తగిలాయట. అప్పుడు జరిగిన యుద్ధంలో వాలుగు కమ్యూనిస్టు విమానాలు కూలాయట.

ఇటు యీ యుద్ధం జరుగుతుండగా మరో కమ్యూనిస్టు మిగ్ విమానాల జట్టు టుంసువాన్ దీవిమీదికి పోతుండగా విమాన విధ్వంసక ఫిరంగులు ప్రేల్చిఉడ్డాయనీ ఒక విమానం మండుతూ సముద్రంలో కూలడం గమనించబడిందనీకూడా ఆ ప్రకటనలో ఉంది. ఇది మట్టుకు ఆగ్నేయంగా 12 మైళ్ళ దూరంలో జరిగింది.

గత అక్టోబరు 10నుండి ఫార్మోజా జలసంధిలో ఇదే మొదటి విమాన యుద్ధం.

అవసర వస్తువుల ధరల పెరుగుదల

నిరోధానికయి ఉద్యమాన్ని ప్రారంభించ ఎ-పి-టి-యు-సి-

పూనిక

హైదరాబాదు, జులై 5

వాగార్జునసాగర్ ప్రాజెక్టు కుడి ఎడ్డున ఆంధ్ర ప్రదేశ్ లేబర్ యూనియన్ కాంగ్రెసు కార్యవర్గం నేటి నుండి 7వతేదీవరకు సమావేశమై అవసరవస్తువులధరల పెరుగుదల నిరోధానికి ఉద్యమాన్ని తీవ్రతరం చేయడంగూర్చి తగు నిర్ణయాలు తీసుకొనగలదు- ఈ సమావేశాలలో సమ్మెకై తేదీనిర్ణయంగూడా చేయబడుతుంది.

శ్రీయుతులు కె. సుదర్శనరావు (ఎం. ఎల్ సి- ఐ ఎన్. టి. యు సి. హైదరాబాద్ శాఖ కార్యదర్శి), టి. అంజయ్య (ఎం- ఎల్- సి-) ఎన్. వి. గిరి (రాష్ట్ర హింద్ మజ్దూర్ సభాధ్యక్షులు), వి. ఎస్. మహాదేవ సింగ్ (హైదరాబాద్ విద్యుచ్ఛక్తి శాఖోద్యోగుల యూనియన్ అధ్యక్షుడు), డా॥ రాజబహద్దర్ గౌడ్ (ఎం సి-ఎ-ఎ-టి-యు-సి- కార్యదర్శి), మక్దూం మొహియుద్దీన్ (ఎం- ఎల్- సి-ఎ. సి. టి- యు- సి- అధ్యక్షుడు), ఎన్ సత్యనారాయణ రెడ్డి (కార్యదర్శి). ఆర్. రామచంద్రరావు (నేషనల్ రైల్వే మజ్దూర్ యూనియన్), ఇస్తికర్ అహ్మద్ (నిజాం సుగర్ ఫ్యాక్టరీ మజ్దూర్ సంఘ కార్యదర్శి)

ఆంధ్రప్రదేశ్ ప్రజా యూనియన్ల ప్రముఖ నాయకులు మొన్న నే సమావేశమై మద్రాస్ ఎక్స్‌ప్రెస్ వార్తా పత్రికల ఉద్యోగుల పోరాటం ప్రారంభమై 72 దినాలయినా ఇంకా అది ఒక కొలికికి రాకపోవడంపై తమ ఆందోళనను వ్యక్తంచేశారు. ఈ సమావేశం ఆంధ్ర మద్రాస్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్‌ల ఆహ్వానంపై జరిగినది, ఇందు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిని కలసి ఈ వ్యవహారంలో వారు జోక్యం కలిగించుకొనినమస్యా పరిష్కారానికి తోడ్పడవలసినదిగా కోర నిర్ణయించబడినది. విజయవాడ నుండి ఆంధ్రప్రభ అక్రమంగా ప్రచురింపబడుతున్నదనుచు అక్కడి ఎక్స్‌ప్రెస్ పత్రికల ఉద్యోగుల పోరాటాన్ని తీవ్రతరం చేయుటగూర్చి గూడా ఆలోచించబడినది.

రాష్ట్ర హైకోర్టులో రిట్ రాబట్టి తేనన విజయవాడ ముసిపల్ కార్పొరేటర్ శ్రీ ఎస్- అప్పారావు పిటాయతుపై విజయవాడ ముసిపల్ కౌన్సిలు అధికారులు, ఎస్సెస్సెల్సీ పరీక్షలు వర్కింగ్ జర్నలిస్టు లిచ్చిన సమాచారాన్ని పురస్కరించుకొని ఫ్యాక్టరీస్ ఇన్‌స్పెక్టర్ విజయవాడలోని ఆంధ్రప్రభ ప్రెస్ అవరణను తనిఖీ చేయగా లోపాలు బయటపడినట్లు సమాచారం వెలువడినట్లు బయటపడినది

యంత్రాలేవీ పనిచేయకూడదని మే 28వ హైకోర్టు హుకుం స్టే ఇచ్చి ఉన్నారు. [ఎస్-ఎస్]

కలకత్తాకు ఉపరాష్ట్రపతి చేరిక

కలకత్తా, జులై 5

దూరప్రాచ్యం మీదుగా యునైటెడ్ స్టేట్సుకు వెళ్ళేందుకు భారత ఉపరాష్ట్రపతి డాక్టర్ ఎస్- రాధాకృష్ణన్ నేడు విశాఖపట్నం నుండి ఐ- ఎ-ఎఫ్ ఎస్కార్టు విమానంలో యిక్కడికి వచ్చారు- వీరికి విమానాశ్రయం వద్ద పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ హోంశాఖ కార్యదర్శి ఎం. ఎం. కాపు మరియు గవర్నర్ ఎ. డి- పి- స్వాగతం చెప్పారు. వీరు రేపటాకి) హోంశాంగ్ మీదుగా మోలాకు ప్రయాణమవుతారు.

పాకిస్తాన్‌కు ఇండియా చెల్లించాల్సిన బకాయిలు ఉన్నాయి

అందువల్లనే తాము బడ్జెటులో దేశవిభజన ఋణానికై కేటాయించలేదని పాక్ ఆర్థికమంత్రి

కరాచి, జులై 5

భారతదేశమే పెద్ద మొత్తాలలో పాకిస్తాన్‌కు చెల్లించాల్సి ఉన్నందున పాకిస్తాన్ ఇండియాకు చెల్లించాల్సిన ఋణానికై ప్రస్తుత బడ్జెటులో ఎట్టి కేటాయింపును చేయలేదని పాక్ ఆర్థిక మంత్రి ఎమ్- షాయిబ్ తెలిపారు-

దేశ విభజన కాంతు పాకిస్తాన్ నుండి ఇండియాకు రు- 300 కోట్లు రావాల్సిన లెక్కలు సరిగావని ఇతను షాయిబ్ అన్నారు- పాకిస్తాన్‌కు ఇండియా నుండి రు 183 కోట్ల మేరకు నగదు డబ్బు రావాల్సి ఉన్నదని వివరించారు-

పాకిస్తాన్ దేశ విభజన ఋణాన్ని 50 వండ్లలో తీర్చడానికి అంగీకరించినది అనే 1949లో స్టెర్లింగ్ విలువ తగ్గించబడినప్పుడు భారత ప్రభుత్వం పాకిస్తాన్‌కు చెల్లించాల్సిన డబ్బును ఆపివేయడం వల్ల మేము విభజన ఋణపు తొలివాటాను చెల్లించలేదు- అప్పుడు పాకిస్తాన్ తనరూపాయివిలువను తగ్గించనిరాకరించడంవల్ల భారత ప్రభుత్వం ఆవిధంగావ్యవహరించినది.

ఈ నెలాఖరులో తాము భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రితో సంప్రదింపుల జరుపనున్నందున ఇంతకన్నా అధికంగా చెప్పదలవడంలేదని అప్పుడు ఉభయదేశాల మధ్యగల ఆర్థిక వివరాలు చర్చకు రాగలవని అన్నారు షాయిబ్.

కరాచి నుండి పాక్ రాజధానిని నాథియా గలికి మార్చ నుండటాన్ని గూర్చి దీనిపై ఎంతకర్చు జరుగగలదో ఇంకా స్పష్టం కాలేదన్నారు- రావల్పిండిలో ప్రసిడెన్షియల్ కాపిటెలు ఎప్పటినుండి పని చేయడం ప్రారంభించేది గూడా తెలుపలేదు

పాకిస్తాన్ ఆర్థికాభివృద్ధికి విదేశ సహాయం ఇదేవిధంగా దొరుకుతూ ఉండగలదని తాము భావిస్తూ ఉన్నామన్నారు వీరు- పాకిస్తాన్ ఇప్పటి వరకు యునైటెడ్ స్టేట్సు నుండి 1170 మిలియన్ డాలర్ల ఆర్థిక సహాయాన్ని పొందినది- 1960 వరకు అంతంకాగల పాకిస్తాన్ తొలి పంచవర్ష ప్రణాళిక వ్యయం రు. 900 కోట్లు- పాకిస్తాన్ యొక్క ప్రస్తుత జాతీయ ఆదాయం రు.2098 కోట్లు- పాకిస్తాన్‌లో ఒక నూనె శుద్ధి కర్మాగార స్థాపనకై సంప్రదింపులు జరుగుతున్నాయి- కరాచీని ఫ్రీపోర్టుగా చేసే ప్రతిపాదన గూడా పరిశీలనలో ఉన్నదని వీరన్నారు-

భారత ఆర్థికాభివృద్ధి కృషిలో అమెరికాతోడ్పాటుకు కారణాలు

(డా॥ థామస్ డబ్ల్యూ. సైమన్స్)

భారత, అమెరికా దేశాల ప్రజల లక్ష్యంలో సామ్యముంటున్నది. అమెరికా స్వాతంత్ర్య ప్రకటనా పత్రంతో "నృష్టిలో మానవులు అంతా సమానులే. సృష్టికర్త వారికి, వివరాలు ఎన్నడూ హరించరాని జన్మ హక్కులను కొన్ని ఇచ్చాడు జీవితం, స్వేచ్ఛ, సౌఖ్యాన్వేషణలో ఇట్టివంటి హక్కులు" అని ఉటంకించబడ్డాయి. ఇతర దేశాలతో తన సంబంధాల విషయంలో అమెరికా సూర్యదర్శకంగా ఉండే మౌలికభావాలివే.

భారతదేశం సర్వసత్తాక ప్రజా రాజ్యం. సమస్త పౌరులకు న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం సమకూర్చాలని, వారి వైయక్తిక గౌరవానికి హామీ యివ్వాలని భారత రాజ్యాంగం చట్టం చెబుతున్నది. ఈ రెండు దేశాల రాజ్యాంగ రచనల పదజాలములో తేడాలుంటే ఉండవచ్చునుగాని, ఈ రెండిటలోనూ గల భావం (తత్త్వం) ఒకటే ఈ ఉభయ దేశాలు వాటి ప్రజలూకూడా సర్వమానవ కల్యాణానికి కృషి చేస్తున్నాయి.

ఈ మహాలక్ష్యాన్ని సాధించటానికి ఈ రెండు దేశాలు కలిసి కృషి చేస్తున్నవి. భారతదేశానికి 1947 లో స్వాతంత్ర్యం సిద్ధించింది. ఈ కొత్త ప్రతిపత్తితో ఏర్పడిన కొన్ని సమస్యలను పరిష్కరించుకోవటము అనాడు ఈ దేశపు మొదటి బాధ్యత అయింది. రాజ్యాంగ నిర్మాణము, సంస్థానాల విలీనీకరణం, శతణాబ్దాల పునరావాస కల్పనలపంటి ఈ బృహత్సమస్యలను భారతదేశం ప్రజాస్వామ్యపద్ధతులగావిజయోపేతంగా పరిష్కరించుకోగలిగింది. అంతట దేశ భవిష్యదభివృద్ధికై పథకాల రచనకు పూనుకొన్నది. తత్ఫలితంగా తొలి, మలి పంచవర్ష ప్రణాళికలు రూపొందినవి.

తొలి పంచవర్ష ప్రణాళికను రచించుకొన్న కాలంలో భారత దేశము ఆహారము విషయంలో చాల క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్నది. ఈ విషయంలో విదేశాల సహాయము కోసం ఎదురు చూచింది. ఆ ప్రారంభ సంవత్సరాలలో భారతదేశం విజయం తర్వాత విజయం సాధించుకొంటూ పురోగమిస్తూఉంటటం అమెరికా ప్రభుత్వమూ, ప్రజలూ గమనిస్తూ వచ్చారు.

అందుచేత సహాయం కావాలన్న భారతదేశపు కోరిక తీర్చటానికి అమెరికా నిర్ణయించుకొన్నది. దానిపై అమెరికా భారతదేశానికి దాదాపు 90 కోట్ల రూపాయలు ఋణముగా ఇచ్చింది: దీని పరంగా భారతదేశానికి 20 లక్షల టన్నుల ఆహారం అందింది. ఈ రెండు దేశాల మధ్య క్రియాత్మకమైన సహకారానికి ఇది నిజమైన ప్రారంభమనవచ్చును. కోట్లాది భారత ప్రజలు కష్టకాలం గడిచేట్లు చేయాలన్నదే వారికి ఏకైక లక్ష్యం.

ఈ రెండు దేశాలమధ్య సహకారములో 1951 నుంచి వేగం హెచ్చినది. ఈ సహకారం అనేక రంగాలకు విస్తరిల్లింది. భారత దేశపు ఆర్థికాభివృద్ధి కార్యక్రమంలో సహకరించటానికి అమెరికా అయిదు ప్రధాన మార్గాలను ఎంచుకొన్నది. ప్రభుత్వానికి ప్రభుత్వం సరాసరిగా సహాయము అందజేసే మార్గం ఒకటి. 1951నాటి గోధుమ ఋణం, మొన్న మొన్ననే 112½ కోట్ల రూపాయల కిమ్మతు గల ఆహార ధాన్యాలు అందజేయటానికి చేసుకొన్న ఒప్పందమూ ఇందుకు ఉదాహరణగా చెప్పవచ్చును.

ఈ ఉభయ ప్రభుత్వాలు సాంకేతిక రంగంలో సహకారానికి ఒడంబడినవి. దీని పరంగా అమెరికన్ సాంకేతికులు భారతదేశంవచ్చి ఇక్కడి నమన్వయల పరిష్కార కృషిలో పాల్గొంటారు. భారతీయ సాంకేతికులకు శిక్షణ గరపుతారు. దక్షిణ భారత దేశంలో అట్లా వ్యవసాయమూ, పరిశ్రమలు, విద్యారంగాలలో సహకారం నెరపుతున్న అమెరికన్ సాంకేతికులు 17 మంది ఉన్నారు వీళ్ళనుగురించి పత్రికలలో పతాక శీర్షికలలో మనకేమీ కనపడకపోవచ్చును. వారు ఆర్థికంగా శిక్షణ గరపటానికీ, భూసార పరిశీలన జరపటానికీ, స్పెషల్ రేడియో ట్యూబులు (వాల్వులు)తయారు చేయటానికి, ఫ్యాక్టరీ పద్ధతులు అభివృద్ధిపరచటానికీ వలసిన శిక్షణ ఇవ్వటానికి పనిచేస్తుంటారు. ఈ సాంకేతిక సహకార కార్యక్రమంద్వారా భారతీయులుకూడా అమెరికావెళ్ళి కొత్త పద్ధతులను, లేదా విశిష్ట పద్ధతులను గురించి నేర్చుకొంటారు.

అమెరికా పాతిక సంవత్సరాలనాడు ఎగుమతి దిగుమతి బ్యాంకు అని ఒకటి నెలకొల్పింది. అమెరికన్ ప్రయివేటు పరిశ్రమలవారు ఇతర దేశాలతో వ్యాపారం పెంపొందించుకోటంలో తోడ్పడటం ఈ బ్యాంకుపని. ఈ బ్యాంకు విదేశాల ప్రభుత్వాలకు నేరుగా అప్పులివ్వదు. ఆపని ప్రభుత్వానికి ప్రభుత్వం స్థాయిలోనే ఉత్తరంగా జరుగుతుంది. విదేశాలలో ప్రయివేటు రంగానికి తోడ్పడటంలోనే ఈ బ్యాంకు తన కృషిని ముఖ్యంగా జరుపుతుంది. ఈ బ్యాంకుపోయిన జూన్ నెలలో భారతదేశంతో ఒక ఒప్పందం చేసుకొన్నది: దీనిపరంగా భారత అర్థికాభివృద్ధి కార్యక్రమానికి అవసరమైన యంత్ర పరికరాలను అమెరికానుంచి కొనటానికి అయ్యే ఖర్చు భరించటానికిగాను అమెరికా 15 కోట్ల డాలర్లు ఇస్తుంది.

వెనుక చిక్కిన దేశాలు అత్యవసర పరిస్థితులలోను, అమెరికా బయట దేశాలలోకూడా యంత్ర పరికరాలు కొనవలసిన ప్రత్యేక పరిస్థితులలోను అట్లా కొనటానికి వాటికి నిధులు కావలసిఉంటుందని. ఇట్టివల అమెరికా ప్రభుత్వం గమనించింది. ఇటువంటి అవసర సమయాలలో అదుకోటానికిగాను అభివృద్ధిఋణనిధి అనేమరొకఋణ ప్రధాన సంస్థను అమెరికా ప్రభుత్వం నెలకొల్పింది. దీనిపథంగా వెనుక చిక్కిన దేశాలు వాటికి కావలసిన సరుకులను, వస్తువులను కొనుక్కోవటంలో తోడ్పడుతుంది. వీటిలో కొన్నిటిని ఇతర దేశాలలోకూడా కొనుక్కోవచ్చును. ఈ నిధినుంచి 7½ కోట్ల రూపాయలు ఋణం తీసుకోటానికి 1958 జూన్ నెలలో భారతదేశం అమెరికాతో ఒక ఒప్పందం చేసుకొన్నది.

భారతదేశానికి సరాసరి అమెరికా ప్రభుత్వంనుంచి మామూలుగా సహాయం లభించే మార్గాలివి. 1947 ఆగస్టు 15వ తేదీ లగాయతు ఈరెండు దేశాలమధ్య కొనసాగిన ఈ విధమైన సహకారం ఫలితంగా భారత ఆర్థికాభివృద్ధి సమన్వయపరిష్కారంలో తోడ్పడే నిమిత్తం అమెరికా 610 కోట్ల రూపాయలకుపైగా ధనం చేకూర్చింది. ఈ మొత్తాన్ని రెండు పెద్ద భాగాలుగా విభజించవచ్చును. ఈ మొత్తంలో రమారమి మూడింట రెండువంతులు అంటే 401.6 కోట్లు రూపాయలు ఋణాల రూపంలోనూ, 209 కోట్ల రూపాయలు గ్రాంటులు (విరాళాలు) రూపంలోనూ ముట్టింది.

ఈ నిధులన్నీ ఉభయ పక్ష ఒప్పందాలపరంగా నూట్టినవి. ఇవిగాక ఇంకా ఇందునిమిత్తం బహుపార్శ్వక కార్యక్రమాలలోకూడా అమెరికా పాల్గొంటున్నది. ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి వంటి అనేక అంతర్జాతీయ సహాయ సంస్థలకు అమెరికా చాలహెచ్చుగా విరాళాలు ఇస్తున్నది. ప్రపంచ బ్యాంకునుంచి భారతదేశానికి 25 కోట్ల డాలర్లు ఋణం లభించింది. ద్రవ్యనిధికూడాభారతదేశానికి సహాయపడింది.

ప్రాంతీయ పథకాలు

అమెరికా ఇంకా, ఇతరదేశాల అభివృద్ధి కార్యక్రమాలకు తోడ్పడటానికై ప్రాంతీయ సహాయ పథకాలలోకూడా చేయి కలపచూస్తున్నది, ఈ ఉద్దేశంతోనే 1951 నుంచిఅమెరికాకొలంబో పథకంలో 'పాల్గొనే సభ్య' రాజ్యంగా ఉంటున్నది 1958 జూన్ 30వ తేదీతో అంతమైన సంవత్సరంలో కొలంబో పథక రాజ్యాలకు అమెరికా 424 కోట్ల రూపాయల మేరకు సహాయం అందజేసింది. ఈ కొలంబో పథకం దక్షిణ, ఆగ్నేయాసియారాజ్యాల అధికతర అర్థికాభివృద్ధికి తోడ్పడటంలో సాధిస్తున్న విజయం, ఇటువంటి ఇతర ప్రాంతీయ పథకాలలో పాల్గొనాలన్నఅమెరికాఅభిమతాన్ని మరింత ప్రోత్సహిస్తున్నది.

అందుకే ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ గడచిన ఆగస్టునెలలో మధ్య ప్రాచ్యానికి ఒకటి. ఆఫ్రికాకు ఒకటి ప్రాంతీయ అభివృద్ధి పథకాలు ఏర్పాటు చేయదగునని ప్రతిపాదించారు: వీటిలో అమెరికా క్రియాత్మకంగా పాల్గొనేట్లు చేయటానికి తన శాయశక్తులా పనిచేస్తానని ఆయన ఆప్రాంతాల దేశాలకు హామీఇచ్చారు.

భారతదేశానికి అమెరికాలో ఎవరి నుంచిగానీ, ఈ ఆధారంనుంచిగాని 1947 ఆగస్టు 15 లగాయతు మొత్తం 757 కోట్ల రూపాయల మేరకు సహాయం చేసింది.

అమెరికా, భారతదేశాలమధ్య జరుగుతున్న సహకారకృషిని గురించి చెప్పటానికి ఇదొక మార్గం. ఈసహాయ ధనం అంతా ఎట్లా వినియోగమయింది? ఈప్రశ్నకు వచ్చే సమాధానం వినటానికి హృదయాహ్లాదకరంగా ఉంటుంది.

ఈ సహాయంలో చాలభాగం, అంటే దాదాపు 310 కోట్లరూపాయలు డబ్ల్యు. సైమన్స్ కోలారు గోల్డుఫీల్డ్సు రోటరీ క్లబ్బులో చేసిన ప్రసంగములోని ముఖ్య భాగాల వ్యాసరూపమిది. సం॥]

యా రీపైనాన్స్ కార్పొరేషన్‌కు అప్పు యివ్వటమైంది.

ఆంధ్రప్రదేశ్‌లో

భారతదేశానికి సహాయపడటానికి త్వరపడుతున్న ఇతర దేశాలతోకూడా అమెరికా ప్రభుత్వం సహకరిస్తున్నది. ఇండియా ముడిఇనుమును ఒరిస్సా నుంచి జపానుకు ఎగుమతిచేసే ఇండో-జపాన్ దీర్ఘకాలిక అభివృద్ధి పథకానికి అమెరికా 9 కోట్ల 50 లక్షల రూపాయలు యిచ్చింది. ఈ పథకంలో అమెరికా సహాయం విశాఖపట్నం రేవు దాకా రైలుమార్గం వేయటానికీ, విశాఖపట్నం రేవులో సౌకర్యాలు అభివృద్ధి చేయటానికి వినియోగించబడవుతుంది. పుదాను రేవు అభివృద్ధికి, విస్తరణకు ప్రపంచ బ్యాంకు సమకూర్చుతున్న ఋణాలకు అమెరికా ప్రభుత్వం హర్షిస్తున్నది. బొంబాయి, కలకత్తా రేవుల అభివృద్ధికి కూడా ఇటువంటి ఒప్పందాలు జరిగినవి.

భారతదేశానికి అమెరికా నెరపుతున్న సహాయమంతా పబ్లికీకరంగానికే పోతున్నదనుకోరాదు. భారత ప్రభుత్వంగానీ, అమెరికా ప్రభుత్వంగానీ ప్రయివేటు రంగాన్ని అశక్తిచేయాలనుకోవటంలేదు. అందుచేత ఎగుమతి - దిగుమతి బ్యాంకు ఋణాలు ఇండియా ప్రయివేటు పరిశ్రమలకు అమెరికా సాధన సామగ్రి కొనుగోలు నిమిత్తం వినియోగపడగలవు. ఈ ధనములో కనీసం హెచ్చుభాగం ఎరువుల ఫ్యాక్టరీల నిర్మాణానికి వేలాది భారతీయ కార్మికులకు పనులు కల్పించగల అల్యూమినియం కర్మాగారానికి వినియోగింపబడవచ్చును. అంతేకాదు అభివృద్ధి పథకపతి నిధినుంచి ఇస్తున్న 7 కోట్ల 50 లక్షల డాలర్ల ఋణంలో కొంతభాగం ప్రయివేటు పరిశ్రమల అభివృద్ధికి కేటాయించవచ్చును.

అమెరికాకోరే ప్రయోజనం

భారతదేశంతో అమెరికా నెరపుతున్న సహకారం న్యాయోజనాలతో కూడినట్టిదని అనేవారూ కొందరు ఉండవచ్చును నిజమే.

దాన్నిగురించి పశ్చాత్తాప పడవలసిన అగత్యంకూడాలేదు. అయితే ఇందులో అమెరికా న్యాయోజనం ఇతర దేశాల ప్రయోజనాల వంటిదే. ప్రపంచంలో సుస్థిరశాంతి నెలకొన్నప్పుడే తన ప్రయోజనాలు ఈడేరగలవని అమెరికా భావిస్తున్నది. సమస్త ప్రజలు అభివృద్ధిగాంచినప్పుడే ప్రపంచ శాంతిస్థాపనసాధ్యంకాగలదు కాబట్టి అమెరికా తన న్యాయప్రయోజనాలు నెరవేరాలంటే యావన్మంది ప్రజల శ్రేయస్సుకు పాటుపడాలని భావిస్తున్నది- ఇదేఅమెరికాన్యాయోజనం-

కమ్యూనిస్టు నవాలును ఎదుర్కోటానికి అమెరికా ఈ సహాయకార్యక్రమాలను ప్రారంభించిందని కొందరంటున్నారు- ఈసమస్యచాలా ప్రాతిపదికమైనదని అమెరికన్‌లు భావిస్తున్నారు- ఈవిషయమై అమెరికా విదేశాంగశాఖ అండర్ సెక్రటరీ శ్రీ సి. డగ్లస్‌డిలాన్ అన్నమాటలు ఇక్కడ ఉదాహరించనగును-

"తెల్లవారేపాటికల్లా కమ్యూనిస్టు కూటమి అన్నది లేకుండా మటుమాయమైపోయినా, నూతనంగా అవతరించిన దేశాల మారుతున్న ఆర్థిక వ్యవస్థలను అధునాతన్న ఆర్థిక వ్యవస్థలుగా రూపొందించటానికి తోడ్పడే మా కృషి ఆగిపోదు. కుంచించుకుపోతున్న ఈ ప్రపంచములో నూరు కోట్ల మంది ప్రజలు సుఖజీవనాన్వేషణలో తమ చిరకాల కోరికలు తీరటానికి అవకాశాలులేక అంగలారుస్తూఉంటే, మనలను అవ్యవస్థ అస్థిరత్వం ఆవరిస్తే ప్రపంచం అర్రాటపడుతున్న సుస్థిర శాంతి'ని చూడజాలము..."

యావన్మంది ప్రజల శ్రేయస్సుకు తోడ్పడటంలో అమెరికాకు ఎటువంటి దుర్భావములు లేవు తన సహాయ కార్యక్రమం ఒక్కటే ప్రపంచంలో అన్ని అనర్థకాలకు దివ్యౌషధం అని అమెరికా భావించటంలేదు. యావన్మంది ప్రజల శ్రేయోభివృద్ధికి కఠిన శ్రమ, నిరంతర కృషిద్వారా ప్రపంచంలోని కొన్ని జాడ్యాలను నయం చేయవచ్చునని మాత్రమే అమెరికా భావిస్తున్నది.

ఇందు నిమిత్తం ఈ విధంగా భావించే అన్ని దేశాల సహకారాన్ని అమెరికా ఆహ్వానిస్తున్నది ప్రపంచ శాంతిని సాధించగల ఈ కృషి ఏ దేశమూ ఒంటరిగా చేయలేదని కూడా అమెరికా దృఢంగా నమ్ముతున్నది. దేశ దేశాలమధ్య సహకారం వల్లనే యిది సాధ్యం కాగలదు. అందుకనే ఈ సమష్టి లక్ష్య సాధనలో భారతదేశంతో సహకరించటానికి తీవ్రంగా కృషి సాగిస్తున్నది. 37 కోట్ల 20 లక్షల భారతీయుల జీవన ప్రమాణాభివృద్ధి కృషికి తోడ్పడటము ద్వారా యావన్మంది ప్రపంచ ప్రజల శ్రేయోభివృద్ధికి మానవులంతా జీవిస్తున్న ఈ ప్రపంచాన్ని మరింత ఆవాసయోగ్యంగా చేయటానికి తోడ్పడుతున్నామని అమెరికా, అమెరికా ప్రజలు విశ్వసిస్తున్నారు.

[మద్రాసులోని అమెరికన్ కౌన్సిల్ జనరల్ డాక్టర్ థామస్

నటీమణి కీ. శే. ఎథెల్ బారిమోర్

(జాన్ ఎస్. విల్సన్)

ప్రముఖ అమెరికన్ నాటక కర్తలు జార్జి కాఫ్‌మన్, ఈడ్నా ఫెర్‌బర్ 1927లో 'ది రాయల్ ఫామిలీ' అనే నాటకం రచించి, దానిలో బారిమోర్ కుటుంబాన్ని పోలిన ఒకనాటక కళాకారుల కుటుంబాన్ని సృష్టించారు- అమెరికన్ నాటకరంగంలోని చరిత్రపు హుందాతనం గలిగిన నటీనటులు కుటుంబం అంటూఉంటే అది డ్యూ బారిమోర్ ధి తప్పవేరేవ్యక్తిదీకాదు. కనుక అప్పుస్తకంపేరు అకుటుంబానికి అన్నివిధాలా తగిపోయింది- ఈ వంశంలో ఎథెల్ బారిమోర్ నాల్గోతరానికి చెందినది- అమె తన సోదరులిద్దరితో పొత్సాహక నాటక ప్రదర్శనలు ప్రారంభించి రంగస్థలరాణిగా ప్రసిద్ధికెక్కింది-

ఈ కళా నైపుణ్యం అమెకుసహజ సిద్ధంగానే లభ్యమయింది- అమె అవ్వ లేన, మాతామహులు మిస్టర్, మిసెస్ జాన్‌డ్యూ, తల్లిదండ్రులు జార్జియానా డ్యూ, మోరిస్‌బారీమోర్, మేనమామ యంగ్ జాన్ డ్యూల కోవలోనే అమెకు నటనఅబ్బింది-తన సోదరులవలెగాక, అమె ఎప్పుడూ నాటకరంగాన్నే నమ్ముకునిఉండి- "వే వార్డు రాకుమారుల్లు" లయొనెల్ జాన్ రంగస్థలంనుంచి తప్పుకోటానికి తీవ్రమైన ప్రయత్నాలు చేసి విఫలులైనారు- కార్టూనిస్టుగా జాన్ ఎంపాజరు- అర్టిస్టుగా లయొనెల్ పైకి రావాలని ఎంతో ప్రయత్నించారు- కాని లాభం లేకపోయింది- పొడగా ప్రాయంలోఉన్న ఎథెల్ ఒక కాన్వెంట్ పాఠశాల్లో చదువుకుంటున్నప్పుడు మాంట్రియల్‌లో ప్రదర్శించే "ది రైవల్స్" నాటకంలో జూలియా పాత్రధరించవలసిందిగా పిలుపువచ్చింది- ఎంతోసంతోషంతో అమె ఆహ్వానం స్వీకరించింది- వంశపారంపర్యంగా వస్తున్న కీర్తిని నిలబెట్టింది- అప్పటినుంచి అమె కీర్తి ప్రతిష్ఠలు నలుమూలలకూ విస్తరించినవి-

కొన్నేళ్లయిన తరువాత ఒకసారి ఇలా అన్నదామె "రంగస్థలంపై నటించాలన్న కుతూహలంతో మేము నటులంకాలేదు- కాని ఇతరవిద్యల కంటే దీనిలోనే రాణించగలగటంచేత మేము దీనికే అంటపెట్టుకొన్నాము-"

తన 18 వ ఏట నర్ హెన్రీ ఇర్వింగ్ నాటకం "ది బెల్స్"లో నటిస్తూ ఇంగ్లండులో పర్యటించినప్పుడు ఎథెల్ తొలివిజయంసాధించగలిగింది కొన్నాళ్ళయిన తర్వాత బస్టన్‌లో అమె తన మేనమామ జాన్ డ్యూతో ఒక నాటకంలో నటిస్తున్నప్పుడు, ఒక రోజున నమీపానఉన్న మరొకథియేటర్‌లో "మూడవరివర్తు" నాటకంలో నర్ హెన్రీ నటించటం చూచింది. ఒకనాడు ఆయనదగ్గరకు వెళ్ళి 'నేను గొప్పనటిని అని ప్రజలు నన్నెప్పుడు మెచ్చుకోరేమండి ఎథెల్ బారిమోర్‌నేనని, ఒక స్పుత్రదూపినని మాత్రమే అంటారే ఎందుచేత?' అని అడిగింది.

నర్ హెన్రీ అమెకు యిచ్చిన సలహా క్లుప్తంగానూ, సూటిగా ఇది: "వారు ఎప్పుడూ ఆ విధంగానే అనేటట్టు ప్రయత్నించండి"అన్నాడు.

అమె 20 ఏళ్ళు నిండకపూర్వమే ఎంతో అందంగానూ, ఆకర్షనీయంగానూ ఉండేది. అమెఇంగ్లండునుంచి తిరిగి వచ్చిన తర్వాత, ఒక పత్రిక అమెను శ్లాఘిస్తూ అమె నాటకాల్లోనే కాక ప్రయివేటు జీవితంలోకూడా విజయాలు సాధించింది" అని వ్రాసింది. అక్కడ గడిపిన ఏడాదిలోనూ అమెను చేసుకొంటానని వచ్చినవారిలో డ్యూక్ ఆఫ్ మాన్‌చెస్టర్, ఎరల్ ఆఫ్ అవ్వా, సర్ రాబర్ట్ పీల్, రిఛర్డ్ హర్డింజ్ డేవిస్, చార్లెస్ బెల్మాంట్ డేవిస్, అంథోనీ హోప్, ప్రిన్స్ రంజిత్ సింగ్‌జీ, విన్సన్ చర్చిల్, అర్థర్ బైరన్, చార్లెస్ డెల వెన్‌వెట్‌మోర్ ఉన్నారు

ఎథెల్ అందాల రాణేకాదు; నాటక కళలో ప్రజ్ఞావంతురాలనికూడా పేరు వచ్చింది. సంగీత రూపకంలో గాయకురాలు అవటమేహేయంగా భావించే లోకంలో ఆ వృత్తి స్వీకరించినందుకు అది పోసుకొంటున్న ఒక స్త్రీ పాత్ర ప్రధానంగా క్లైడ్ ఫిచ్ రచించిన నాటకములో అమెను ప్రధాన భూమిక నిర్వహించవలసిందిగా చార్లెస్ ఫ్రోమన్ పంపిన అహ్వానంతో అమెకు మంచి రోజులు ప్రారంభము అయ్యాయి. "కాప్టెన్ జింక్స్ ఆఫ్ ది హార్స్ మెరైన్స్" అనే నాటకము ఫిలడెల్ఫియాలో తొలిసారిగా ప్రదర్శింపబడినప్పుడు, ప్రజాదరణ పొందలేకపోయింది అయినా, లెక్కచేయక ఫ్రోమన్ న్యూయార్కు నగరములో గారిక్ థియేటర్‌లో కనీసం రెండు వారాలయినా నడవకపోతుందా అనే ధీమాతో ప్రదర్శించాడు.

నాటక రచనకు సంబంధించిన సంతవరకూ న్యూయార్కు విమర్శకులుకూడా ఫిలడెల్ఫియన్లలాగానేతేలిగ్గావారు కాని, ఎథెల్ బారిమోర్ అందంతోపాటు హావ, భావ ప్రదర్శన, మధుర గాత్రం, రాటుతేలిన నటన, అనుకోని విధంగా అమె నటనలో ప్రదర్శించిన రాచఠీవి మూచి అంతా ఎంతో మెచ్చుకొన్నారు.

ఈ విమర్శకుల బ్రహ్మరథంతో అమె నటనా జీవిత కుసుమం వికసించింది. జాతి యావత్తూ కీర్తించే నటిగా అమె పేర్నెక్కి గన్నది. ప్రస్తుతం అప్పలూ, అమ్మమ్మలూ అయిన అప్పటి యువతులెందరో ఎథెల్ బారిమోర్ లాగ వయ్యారంగా నడవాలనీ, ఇంపుగా మాట్లాడాలనీ, సొంపుగా కనిపించాలనీ తంటాలు పడేవారు.

"కాప్టెన్ జింక్స్" నాటకం విజయవంతంగా మూడవవారం నడుస్తున్నప్పుడు, ఒక రోజున మిస్ బారీమోర్ సిక్స్ ఎవెన్యూ 35 వ వీధి కలిసేచోట పోస్టరులో అమె పేరు పెద్ద పెద్ద అక్షరాలలోచూచి తానే ఆశ్చర్యపడింది. అమెతో మాట మాత్రంగానైనా సూచించకుండా ఫ్రోమన్ అమెను లారాపథంలోనికి తీసుకువెళ్ళాడు. అమె తన పేరుచూచి కేవలం గర్వపడనూలేదు; పకపక నవ్వనూ లేదు. ఆనంద బాష్పాలు హుతాం కనుల వెంట రాలినవి.

57 సంవత్సరాలనాటి ఆ రాత్రి మొదలు-అమె ఎప్పుడూ తారగానే విలసిల్లినది. కేవలం అధునిక తంగస్థల ప్రముఖ తారలలో ఒకరెగానే గాక, డ్రూ బారిమోర్ వంశ సంప్రదాయసిద్ధమైన తారగా ప్రసిద్ధికెక్కింది.

డ్రాయింగు రూమ్ కామిడీల్లో అమె నటనప్పుడు థియేటర్లు ప్రేక్షకులతో క్రిక్కిరిసిపోయేవి. అద్భుత విజయం పొందిన నాటకాలు రెండు జూ అకిన్స్ "డి క్లాస్సీ" సోమర్‌సెట్ మాం(మ్) మ్ రచించిన "ది కాన్‌స్టెంట్ వైఫ్". ఒక తరహా పాత్రలుధరించటమంటే అమెకు అట్టే ఇష్టం ఉండేదికాదు. "ఏ డాల్స్ హౌస్" లో నోరా, "ఏలిస్-సిట్-బైదైర్" లో మిసెస్ గ్రే, "ది లేడీ ఆఫ్ ది కామెలియాస్"లో మార్గరెట్ గాటీర్, "ది స్కూల్ ఫర్ స్కాండల్ లో" లేడీ టీజల్, "ది సెకండ్ మిసెస్ ట్రాంక్వీరే"లో పాలాగా అమె నటించింది. షేక్స్పియర్ నాటకాలు "ది మర్చెంట్ ఆఫ్ వెన్నిస్", "రోమియో అండ్ జూలియట్", "హామ్లెట్" మొదలైన వాటిని గురించి వ్యాసాలు వ్రాసింది అమె. "హామ్లెట్" లో అమె ఒఫీలియాగా నటించింది. ఈపాత్రి చిన్నదవటంచేత ఒక్కొక్కప్పుడు దీనికి తగిన ప్రాముఖ్యం ఇవ్వరు. ఒఫీలియా పాత్ర నిర్వహించాలంటే మీరు "హామ్లెట్" ను పూర్తిగా అర్థం చేసుకొని, కవిత్వం విషాదాంతం, చిత్తచాంచల్యం అంటే ఏమిటో అవగాహన చేసుకోవాలి". అని ఆపాత్రను గురించి అన్నది.

అమె "స్కార్లెట్ సిస్టర్ మేరీ"లో పల్లె పిల్లగానూ, "రోజ్ బెర్నిన్"లో మామూలు రైతు బిడ్డగానూ, "వైట్ ఓక్స్" లో 101 ఏళ్ళ వృద్ధమాతగానూ నటించింది 1928లో ఎథెల్ బారిమోర్ థియేటర్‌లో ప్రారంభింపబడిన "ది కింగ్‌డమ్ ఆఫ్ గాడ్"లో 19, 29, 72 ఏళ్ళ నన్‌గా నటించింది.

"ఆ విధ వయస్సులలో కనిపించేందుకు నేను మేకప్ చేసుకోలేదు. నటించిన వివిధ వయస్సుగల పాత్రలలో లీనమైపోయేదానిని" అన్నది.

నాటక కళా దేవతను అమె తొలిగా చూడక తపస్వినిలాగ ఏకాగ్రచిత్తంతో ఆరాధించేది.

"ప్రయాణంలో పడే కష్టాలను చూచి కొందరు ఎందుకు బాధపడతారో నాకు అర్థంకాదు. పర్యటనంటే కొందరి మొహాలు, వాడిన పూవుల్లాగ ముడుచుకుపోతుంటవి. కాని నాకు మాత్రం ఎప్పుడూ పర్యటించటమంటే యెంతో ఇష్టం-ప్రేక్షకశాల డెస్సింగ్ గదులు, వాటిలో ఎలుకలు వగైరా అంతా ఒకవింతగా నాకు కనిపిస్తుంది అన్నదామె.

రాచరికపు సంప్రదాయంలాగ అమె బోధించింది తాను స్వయంగా ఆచరించి చూపుతుంది- 1943 లో తన 64 వ ఏట "ది కావన్ ఈజ్ గ్రీన్" నాటకంలో 40 రాత్రుళ్లు ఏకధాటిగా నటించింది- అమె న్యూయార్కులోనూ, తదితరచోట్లా వరసగా నటించే అవకాశంలేనిదే ఏ నాటకంలోనూ రంగస్థలం ఎక్కకూడదనే భావంతో ఇటీవల కొన్నాళ్లుగా పాల్గొనటం విరమించుకొంది.

అమె యివ్వడు నటించినా "న్యూయార్కు"లోనేగాని ప్రాడ్వే'లోకాదు. 'బ్రాడ్వే' అంటే తంగస్థలాన్ని చూడకన చేయటమని అమె అభిప్రాయం.

అలెగ్జాండర్ కిర్క్‌లాండ్ ఒకసారి అన్నట్లు అమెను అన్ని జాతులవారు ఎంతో గౌరవంతో చూచేవారు. అమె గొప్ప నటిమణి. అంతేగాక అమె రూపం ఎదుటివారి మనస్సులలోనూ గౌరవ మర్యాదలను రేకెత్తించింది.

ఎథెల్ అంటే అమె సోదరులు లయొనెల్, జాన్‌లకుఎంతోభయమూ, భక్తీ ఉండేవి. 1932 లో "రాస్పుటిన్ అండ్ ది ఎంప్రెస్" చలనచిత్రంలో నటించేందుకు తన సోదరులిద్దరితో కలిసి అమె తొలిసారి హాలీవుడ్ వెళ్ళింది. ఒకరోజున స్టూడియో ప్రక్కన జాన్ ఎథెల్‌కూచుని కబుర్లు చెప్పుకొంటున్నారు. ఆ సమయంలో ఒక స్టూడియో ప్రెస్ ఫొటోగ్రాఫర్ పబ్లిసిటీ నిమిత్తం ఒక ఫొటో తీసుకొందామని వచ్చారు.

"మిస్టర్ బారిమోర్ ఏదో భావం ప్రకటించండి. మిస్ బారిమోర్‌ను కూడా భావం ప్రకటించమని చెప్పండి" అని కెమెరా నరిచేస్తూ అన్నాడాయన.

"ఏమిటి అమెతో చెప్పటమా? నేనే ఎట్లా ఉండాలో అమెను అడుగుతా" అన్నాడు జాన్.

ఎథెల్ ప్రతిపేషయాన్ని కూలంకషంగా అవగాహన చేసుకొనేది. విశ్రాంతి దొరికినప్పుడల్లా అమె కుగ్రంథపఠనం తప్ప వేరే గొడవేదీ ఉండేది కాదు. అమెకు బేస్‌బాల్, బాక్సింగ్ అంటే అభిమానం మెండు. జాక్‌డెంప్సీ, జెస్ విలార్డుల ఓడించినప్పుడు ఆమె రింగ్ ప్రక్కనేఉన్నది. కాని వ్యావృత్తికంగా అమె క్రీడలకు ద్వితీయ స్థానం ఇవ్వవలసివచ్చేది. బాక్సింగ్ పోటీలు, బేస్‌బాల్ ఫలితాలు వినేటందుకు డెసింగ్ రూమ్‌లో రేడియో పెట్టుకొనేది. ఒకరోజున "ది కావన్ ఈజ్ గ్రీన్" అనే నాటకం అయిన తర్వాత, తాలుల్లా బాంక్‌హెడ్ అభినందించేటందుకు డెసింగ్ రూములోకి వచ్చాడు. అయన్నిచూడగానే "చూచారా, ఇవ్వాళ డాడ్జర్స్ రెండు గేములు ఓడిపోయారు" అంటూ ఆయన వచ్చిన స్థంగతి మతిచిపోయేటట్లు చేసింది. ప్రపంచ పోటీలు జరిగే సమయంలో, హాలీవుడ్ నిర్మాతలతో చేసుకొన్న కంట్రాక్టులో, తాను రాత్రిళ్ళు ఖ్యాతమేమాటింగ్‌కు వస్తాననే షరతుపెట్టేది. అంటే పగలంతా అపోటీలు తిలకించేది.

అది లూయీ - స్కేమ్‌వింగ్‌పోటీ రెండవరోజు. "వైట్ ఓక్స్" నాటకాంతంలో ప్రేక్షకులఅభినందనలుఅందుకొనే నిమిత్తం రంగస్థలంమీదికి పరిగెత్తింది. అభినందనల రణగణ ధ్వనిలో, 101 ఏళ్ళ ముసలమ్మ వేషంలో ఉన్న ఎథెల్, తోటి నటీనటులు చెవులకు "లూయీ నాకవుట్ మూడుగా మొదటగా వచ్చాడు. బలే దెబ్బ" అని ఊది తన కడుపుబ్బరం తగ్గించుకున్నది.

ఎవరైనా అమెమనస్సుకు కష్టం కలిగిస్తే సమయస్ఫూర్తిగా చురకలు పెట్టి వాళ్ళ నోళ్ళు మూయించేది. 1941లో బ్రిటిష్‌ప్రజల సహాయార్థం ఐహుమతులు పంపే నిమిత్తం రేడియో సిటీ మ్యూజిక్ హాల్‌లో ఏర్పాటుచేయబడిన చౌచౌ సందర్భంలో కాప్టన్ ఇలాంటి చురకేతిన్నాడు. తాతలచేత పారు సాధారణంగా ధరించే పాత్రలు కాక కొత్తరకం పాత్రలు వేయించి వినోదం కల్పించే బాధ్యత కాప్టన్‌వహించాడు. "లిలీ పోన్స్‌చేత "మిస్సదిమూచర్" పాడిస్తే ఎలాఉంటుంది? లేదా బారిమోర్, మెర్మన్, వాటర్స్‌చేత దిత్రి ఎథెల్స్ ప్రదర్శిస్తే? అని ఆలోచించుకొంటూ బారిమోర్‌కుఫోన్ చేశాడు.

"జెనిఫర్ ప్రదర్శనం ఇవ్వవలసిన దెష్టుడు" అడిగింది ఎథెల్.

"ఫిబ్రవరి నెలలో తెండవ అదివారం రాత్రి" కాప్టన్ జవాబిచ్చాడు.

"అయ్యో, ఆరాత్రికి నాకుగొంతువాపు (లారింజిట

చైనా సేద్యానికి స్థానిక యిరువుల ఉపయోగం

మూరు మూలకు కూడా పంట కాలువల ద్వారా నీరు సరఫరా అవుతున్నట్లు భారత ప్రతినిధివర్గం వివరణ

కొత్తఢిల్లీ, జులై 5

స్థానిక యిరువులను పుష్కలంగా ఉపయోగించుకుంటూ సేద్యపు నీటి సౌకర్యాలను విస్తృతపరచడంలో చైనా దేశం గొప్ప పురోగతిని సాధించింది. మారుమూల నేలకు సయితం నీటిని అందించే కాలవలను త్రవ్వడం ఇందుకు బాగా దోహదం చేసింది. నీటి అడుగున వుండే బురద ఘనసారాన్ని పెంపొందిస్తున్న విషయం రైతులకు బాగా తెలుసు. నీటి ప్రవాహంతో యిది కొట్టుకు వస్తుంది. కాలవలలోనూ, మడుగులలోనూ వుండే యీ బురదను పైకి తీసి దూర ప్రాంతాలలో వున్న చేలకు కూడా రైతులు కష్టపడి తీసుకుపోతారు.

చైనాలో సేద్యపు నీటి సౌకర్యాలనూ, నీటి నిలవ ప్రాజెక్టులనూ పరిశీలించేందుకు భారత ప్రభుత్వం 1959 జనవరిలో ముగ్గురు వ్యక్తులతో కూడిన ఒక ప్రతినిధివర్గాన్ని పంపించారు. వారు సమర్పించిన నివేదికలో పైవిషయాలున్నాయి

చైనా దేశపు రైతులు అనాది నుంచీ తమ పంట చేలకు సారాన్ని సంరక్షించుకోగలుగుతున్నారు- అందుకు వారు చెరువులూ, మడుగులూ, కాలువలలోని బురదను ఉపయోగిస్తున్నారు- భారత దేశంలో కూడా యిదేవిధంగా చెరువులూ, మడుగులూ, పంటకాలువలలోని బురదను వుపయోగించాలని భారత ప్రతినిధివర్గం సిఫారసు చేశాం- పాదాయికంగా పంట కాలువలను యేర్పాటు చేసుకోవాలనీ, వ్యవసాయ సహకారసంఘాలే కనుక యీ పనిని చేపట్టితే, ఆలస్యానికి తావుండదనీ వారు సూచించారు-

చైనా చైనాలో వరదల కాలంలో నీరు పుష్కలంగా చెరువులోకీ మడుగులకీ లోకీ జలాశయాలలోకీ మళ్ళించి నిలువచేసి, సేద్యానికి వాడుతున్నారు.

వరదనీటిని నిలవచేయడానికి మడుగులు త్రవ్వినా, అవావృష్టి కాలంలో అవి ఎంతకాలం వరకూ నీటిని నిలువ చేయగలుగుతాయన్నది ప్రశ్న- 21, 22 రోజులవరకూ అక్కడ నీరు యింకిపోకుండా వుంటుంది- చాలా సమయం నీటిని నిలువ వుంచేందుకు, జలాశయాలను నిర్మిస్తున్నారు- ఏమైనా సేద్యానికి చిన్న నీటివనరులే ప్రధానము. భారీ ప్రాజెక్టులను నిర్మించినా, అవి చిన్న నీటి వనరులకు సహాయకరంగా వుండడానికే-

అక్కడ సేద్యానికి మన దేశంలో వేసినట్లు అవసరమైనంత నీరు అక్కరలేదని కూడా యీ ప్రతినిధివర్గం పరిశీలనను బట్టి తేలింది.

చైనాలో ఉక్కు కొరత వున్నందువల్ల, కలప వాడకాన్ని అక్కడ ప్రోత్సహిస్తున్నారు- పంటకాలువలూ, భవనాలూ, ఎత్తిపోతల పథకాలూ, ఆయకట్టు తయారీలూ ఎక్కువగా కలపనే వాడుతున్నారు- కొన్నిచోట్ల ఖరీదైన యంత్రాలను ఉపయోగిస్తున్నారు- అయితే ఉక్కును అసలు వాడడమే లేదు-

భారత దేశంలో కూడా స్థానికంగా లభించే సరుకునే వాడాలనీ, విదేశీ యంత్రాలనూ, సిమెంటు, ఉక్కులతో తయారయ్యే వస్తువులనూ వీలైనంత తక్కువగా వాడాలనీ యీ ప్రతినిధి వర్గం సూచించారు:

చేలకు నీరు పెట్టేముందు ఆ చేలను సంరక్షించడంలో చైనా రైతు చూపుతున్న శ్రద్ధ గమనార్హం. వరి, గోధుమ, జొన్న, పొగాకు చేల విషయంలో వారు చాలా శ్రద్ధ చూపుతున్నారు.

మన దేశంలోకూడా రైతులు చేల సంరక్షణపట్ల శ్రద్ధ చూపేటట్లు తగిన ప్రచారం చేయాలి. చేలను విధంగా సంరక్షించాలో ప్రదర్శించి చూపాలి.

చైనాలో పెద్దరకం చిన్న నీటి వనరులనీ, చిన్న రకం నీటివనరులనీ వ్యవస్థాపన మే మీ లేదు- స్థానికంగా దొరికే పదార్థాలతోనూ, అక్కడి అంగబలంతో తయారైన నీటి వనరులను చిన్న నీటివనరు లంటారు-

భారత దేశంలో "భూసారరక్షణ" పద్ధతులు గా పరిగణించబడుతున్న వాటిని చైనాలో "భూముల బాగు నే త" పద్ధతు లంటారు- చైనాలో భూమి ఒరిసిపోకుండా చర్యలు తీసుకోవడమేగాకుండా, రాలిపడి పెంపొందించే విషయమై కూడా యెక్కువ శ్రద్ధవహిస్తున్నారు. ఈ పనులన్నింటినీ రైతులు తమంత తాముగానే చేసుకుపోతున్నారు. ప్రతినిధివర్గానికి ఎక్కడా యంత్రాల జాడే కనిపించలేదు.

అదేకృషి మన దేశంలో జరగాలంటే ముందు రైతులకు అవసరమైన శిక్షణనివ్వాలనీ, అవసరమైతే శాసనం కూడా చేయవలసి వస్తుందనీ యీ ప్రతినిధివర్గం అన్నారు-

చైనాలో వివిధరకాల నేలల లక్షణాలనూ, నేల పొరలన్నింటినీ తెలుసుకునేందుకు దేశం మొత్తం మీద సర్వే జరుపుతున్నారు-1958 నవంబరులో యీపని మొదలెట్టారు- 1959 అల్లా బరులో మొత్తం సేద్యపుభూమి సర్వే పూర్తయిందని అనుకుంటున్నారు-

చైనాలో పాగుతున్న భూసారరక్షణ కృషికి భారత ప్రతినిధివర్గ సభ్యులు ముగ్ధులయ్యారు- ఆ కృషి అంత త్వరగా జరగడం చూసి వారికి ఆశ్చర్యం కలిగింది-

భారతదేశంలోకూడా చైనాపద్ధతిలోనే భారీయెత్తున కర్షకుల చేతనే భూసార రక్షణ కార్యక్రమాన్ని అమలు జరిపించడం చాలా ముఖ్యమని మాకు తోస్తోందని వారన్నారు- భారతదేశంలో ఎక్కడైనా యీకృషి జరుగుతోందంటే, అది ప్రభుత్వ పరంగానే- అయితే, కర్షకుల తరఫున ఆ కృషి జరిగితేనే అది మంచిఫలదాయకం అవుతుందన్నారు- భారత ప్రతినిధి వర్గం అయితే, భారత పరిస్థితుల దృష్ట్యా అది అంత సులభం కాదని కూడా వారు ఒప్పుకున్నారు- ఇందుకు గ్రామ, ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాలలోని రైతులకు పరిమిత మొత్తాలలో ఆర్థికసహాయం చేయాలన్నారు-

తమ వ్యవసాయ ప్రణాళికలోని ఎనిమిది హంగాలను తు-చ- తప్పకుండా అమలుజరపడంవల్లనే, వ్యవసాయోత్పత్తి చాలా హెచ్చిందని చైనా చెప్పుకుంటుందని వీరన్నారు- ఆ ఎనిమిది అంశాలూ ఏమిటంటే, సేద్యపు నీటి సౌకర్యాలు, ఎరువులూ, పైరుపైర్ల వాడకం, లోతుగా దున్నడం, భూసారాన్ని పెంపొందించడం, విత్తనాలు యేరుకోవడం, విత్తనాల ఉత్పత్తి చేయడం, దగ్గర దగ్గరగా మొక్కలు నాటడం, మొక్కల సంరక్షణ, తెగుళ్ళ నివారణ. మంచి పనిముట్లు వాడడం, పంటచేల నిర్వహణ.

లోతుగా దున్నడం, దగ్గర దగ్గరగా విత్తు నాటడమూ తప్ప మిగిలిన అంశాలన్నింటినీ భారతదేశంలో అనుసరిస్తూనే వున్నారు- ఈ రెండు అంశాలనూకూడా అనుసరించవలసినదని రైతులకు సిఫారసుచేసేముందు, మచ్చుకు వాటిప్రభావం సేద్యంచేసి చూడాలని ప్రతినిధివర్గంసూచించారు.

భారత ప్రతినిధివర్గ సభ్యులు ప్రదర్శన క్షేత్రాలనూకూడా చూశారు. వాటి విస్తీర్ణం సాధారణంగా 1660 ఎకరాలుంటుంది- ఈ క్షేత్రాలలో వ్యవసాయ కార్యకలాపాలు ఎక్కువ ఉత్సాహంతో సాగుతాయి- యెందుకంటే, వీటి ఫలితాల ప్రభావం పొరుగున వున్న చేలపై వుంటుందికాబట్టి.

సాంకేతిక సిబ్బంది కొరత గా వున్నందున, అన్ని మాధ్యమిక పాఠశాలలలోనూ యింజనీరింగు సూత్రాలలో స్వల్పకాలిక శిక్షణగలవుపాఠాలు తరువాత, యెక్కువ శాతంపాటు అనుభవ పూర్వక శిక్షణ గలుపుతారు- ఇంజనీరింగు పట్టభద్రుల విద్యాసౌకర్యానికూడా విస్తృతంచేస్తున్నారు-

సర్వేలూ, దస్త్రాలూ, నమూనాల తయారీ— యీ మొదలయిన కార్యకలాపాలను శిక్షణపొందినవారు నిర్వహిస్తే రైతులే వాటిని నిర్మిస్తారు

దేశంలో వివిధ ప్రాంతాలలో తలపెట్టిన కార్యక్రమాల తీరూ నమూనాలను పరిశీలిస్తూ కేంద్రమూ, రాష్ట్రాలూ పత్రికలు ప్రచురిస్తాయి భారత దేశంలో కూడా స్థానిక భాషలలో యిలాంటి పత్రికలను వెలువరించాలని యీ ప్రతినిధివర్గం సూచించింది.

చైనా ముఖ్యపట్టణం పెకింగ్‌లోను రాష్ట్ర రాజధానులలోనూ జరిగే పరిశీలనాలను గురించి ప్రస్తావిస్తూ భారత దేశంలో కూడా కేంద్రము లోనూ, రాష్ట్ర రాజధానులలోనూ శాశ్వత ప్రాతిపదికపై వ్యవసాయ ప్రదర్శనాల నేర్పాటుచేయాలని యీప్రతినిధి వర్గం వారన్నారు. అక్కడప్రదర్శించే భాగాలూ నమూనాలూ ఆధునికంగానూ ఆకర్షణీయంగానూ ఉండాలని కూడా వారు సూచించారు-

సాంకేతికోత్పత్తి కార్యక్రమాని సంబంధించి చైనా ఒక అంశంపై కేంద్రీకృతమయిన చర్య జరగాలంటే ప్రమాణ ఉత్పత్తులతో ఉద్యమాన్ని ప్రారంభించవలసిరావలనీ ప్రచారంపొగిలాలనీ జాతీయోద్యమం చేసిన వారికి బహుమతులివ్వాలనీ; నగదు బహుమతులకు తోడు ప్రధాన మంత్రి ప్రశంసా పత్రమును కూడా బహూకరిస్తే రైతులకు ప్రోత్సాహకరంగా ఉంటుందనీ ప్రతినిధివర్గం సూచించింది. అంగబలాన్ని కూడా సక్రమంగా ఉపయోగించుకోవాలనీ చైనా వారు చైనాలో గడిచిన 70 వేల వరకూ జలాశయాలు, కమ్యూనులే ఈ పనిని నిర్వహిస్తాయి. లక్షాలు తగ్గడం వలన కలిగే దుష్ఫలితాలను కమ్యూన్‌లలో ప్రదర్శించడము వలన ప్రతీ ఒక్కరూ లక్ష్యసాధనకు సాయశక్తులా కృషిచేస్తారు.

ఆహారోత్పత్తి ఇను మూ ఉత్పత్తి విద్యుదుత్పత్తి -- ఈ మొదలయిన కార్యక్రమాలను చైనాలో కమ్యూన్‌లు నిర్వహిస్తాయి- సాధారణముగా కమ్యూన్‌లలో ఉండేవారిలో నూరిలో 50 వంతుల మంది దృఢకాయులే పనిలోఅలు పరిగణలెక్కగట్టి అవి కార్యక్రమాలను నిర్ణయిస్తాయి-

భారతదేశంలో అంగబలాన్ని పూర్తిగా ఉపయోగించుకునేందుకు దేశములో దృఢకాయులెంతమందిఉన్నారో ఎప్పుడెప్పుడు వారు పనిచేయడానికి అవకాశం ఉంటుందో సర్వే జరపాలని ఈప్రతినిధివర్గం సూచించింది- వ్యవసాయ కార్యకలాపాలు లేనప్పుడూ దేశంలో లక్ష్యమయ్యే అంగబలాన్నంతనూ సహజ నిర్మాణ కృషికి ఉపయోగించుకోవాలి- "ఇంచుమించు లభ్యం కాగల అంగబలంలో ఒకేసారి ఎన్ని కార్యక్రమాలను అమలు జరపవీలవుతుందోకూడా నిర్ణయించవచ్చు" అని ప్రతినిధివర్గం అన్నది-

—...

కాశ్మీరు యాత్రికులకు వరదలు

ఢిల్లీ-శ్రీనగర్ ల మధ్య విమాన సర్వీసు బంద్

శ్రీనగర్, జూలై 5

గడచిన 60 గంటల నుంచీ కురిసిన అధికవర్షాలవల్ల యిచట రాకపోకలు నిలిచిపోయాయి జీలంనది పొంగి ఈ ప్రాంతంలో మిట్టపల్లాలు ఏకమయినవి. శ్రీనగర్- అన్నంగ రోడ్డు నీటిలో మునిగి పోయినది. నిన్నటినుంచి ఢిల్లీ- శ్రీనగర్ లమధ్య నడచే విమానాలుకూడా తాత్కాలికంగా నిలిపివేయబడ్డాయి.

ఈ వరదల కారణంగా కాశ్మీరులోయ శ్రీనగర్ పరిసరప్రాంతాల మధ్య టెలిగ్రాఫు టెలిఫోను సంబంధాలు క్రమంగా కొనసాగడం లేదు- కాశ్మీరు ప్రధాని బక్షీగులాం మహమ్మదు, డెప్యూటీ ముఖ్యమంత్రి బయలుదేరి నిన్న యీ వరద ప్రాంతాలను పరిశీలించారు. జీలంనది గట్లను మరమ్మతు చేయించే ఏర్పాట్లు సత్వరంగా చేయబడినవి-

పశ్చిమ గోదావరి జిల్లా బస్సు రవాణా జాతీయీకరణ

సెప్టెంబరు తర్వాతగాని ప్రారంభించబడదని శ్రీ గురుప్రసాద్

విజయవాడ, జులై 5

కృష్ణాజిల్లాలో రోడ్డు రవాణా జాతీయీకరణ వచ్చే సెప్టెంబరులోగా పూర్తవుతుందని ఈ స్కీము పశ్చిమ గోదావరిజిల్లాకు ఆ తరువాత విస్తరించబడగలదని ఆంధ్ర ప్రదేశు స్టేటు రోడ్ ట్రాన్సుపోర్టు కార్పొరేషన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గురుప్రసాద్ తెలిపారు.

గత గురువారం విజయవాడ రోటరీక్లబ్ సమావేశంలో మాట్లాడుతూ వీరు ఆంధ్ర ప్రాంతంలో 1959 ఏప్రిల్ 1వ తేదీన ప్రారంభించబడిన బస్సుల రవాణా జాతీయీకరణ 1956 మార్చి ఆఖరుతో పూర్తి కాగలదన్నారు. ఈ స్కీము విజయవంతంగా అమలుజరుగుటలో ప్రజలు తోడ్పడాలని కోరారు.

...—

నిర్బంధ విద్యా ఉద్యమం

మెడ్రాస్, జులై 5

మెడ్రాస్ పంచాయత్ పరిషత్తులకు నిర్బంధ విద్యా ఉద్యమం అమలులోనికి తేబడుచున్నది.

కథాద్యుత్కోణం:

సహకార వ్యవసాయము

శ్రీ ఎం: రామకోటీశ్వరరావు

ఒక గ్రామములో రామిరెడ్డి, కోటయ్య చౌదరి, నాగిశెట్టి, పల్లె వీరబ్రహ్మం, కంసాలి విభీషణాచార్య, గాలిబుసాహెబు, బుడబుక్కల రామన్న, ఎరుకల వీరవెంకు, మేదరి వీరేశం, సాలె చంద్రం ఉన్నారు- రామిరెడ్డి 3100 ఎకరముల మెరక సేద్యంభూమి, 10ఎకరములమాగాణి 5ఎకరముల మామిడితోట, రెండుకుంటలు, 30ఎకరముల బీడు, వెయ్యి తాటిచెట్లు 400 తుమ్మలున్నవి- 5జతలఎడ్లు, 3జతల దున్నపోతులు, 4పాడిబర్రెలు, 8అవులు, 10దూడలు వగైరా ఒకగుఱ్ఱం ఉన్నవి- అయన త్రివ్విించిన కుంటలలోనినీరు సంవత్సరాదివరకు త్రాగుచుంటారు-

కోటయ్య చౌదరి5ఎకరాలమెరక భూమిఉన్నది- రామిరెడ్డి తనస్వంత పర్యవేక్షణలో చాలా సంవత్సరముల నుండి పనిచేయు అరితెరినవారు మరియు కుమారుల సహాయముతో ఆదర్శప్రాయమైన వ్యవసాయం చేయించుకుంటాడు- భూములలో మందలు పెట్టిస్తాడు- 100 బండ్ల ఎరువుకొంటాడు- కంపోస్టు ఎరువులు తయారుచేయిస్తాడు- ఇంకా అమోనియా మొదలగువానిని కొంటాడు- తక్కిన 3 నుండి 10 సభ్యులకు భూములు లేవు- పత్రికలలో సహకార వ్యవసాయ సంగతులను విన్నారు- 3 నుంచి 10 సభ్యులు చౌదరిగారితో సంప్రదించడానికివచ్చిమేము సహకార వ్యవసాయ సంఘములో సభ్యులుగా చేరి, అప్పు తీసికొని కొనుట క్కొక్కజత దున్నపోతులను కొనుక్కొని వ్యవసాయం చేయదలచినాము. కాని మాకు స్వంత భూమి లేదు. మనము సహకార సంఘం యేర్పాటు చేసికొన్నట్లయితే, మరికొంత పొలము కౌలుకుకూడ తీసికొనిమీభూమిని, రామిరెడ్డిగారిభూమిని కలిపి సహకార వ్యవసాయము చేయించుకుందాము. పండిన పంటలో ఏదైన భూమి పాలు యిచ్చి, తక్కిన పంటను అతకలమీద పంచుకుందాము రామిరెడ్డిగారు హాయిగా ఇంట్లో ఉండవచ్చును అన్నారు. ఇంకా తావిధముగా అన్నారు: సర్కారు వారు సహకార వ్యవసాయ సంఘాలకే అప్పు యిస్తారట. మరనాగలి (Tractor) పంపిస్తారట. విత్తనాలు ఎరువులు యిప్పిస్తారట. మంచి ధరలు వచ్చిందాకా మనము పంటలను అమ్ముకోకుండా ఉంచుకొనేటట్లు చేస్తారట. సహకారశాఖ ఇన్స్పెక్టర్‌ను ఉంచుతారట. ఇదివిని, చౌదరిగారు ఈ విధముగా అనిరి. నా 5 ఎకరాలలో నేను, నా భార్యా, పిల్లలు కష్టపడినట్లు, గడ్డి పీకివేసి, బాగా దున్ని రెండెకరాలలో మిరపకాయలు 3 ఎకరాలలో పొగాకు పండించుకొంటాను- దాదాపు 2000 రూపాయలు నగదు అదావస్తుంది- ఎక్కడన్నా దొరికితే 10 ఎకరములు పాలికి తీసికొని జొన్న వేస్తాను- తిండి గింజలు గొడ్లమేత సంపాదిస్తాను- అప్పులేకుండా జీవిస్తాను- ఎప్పుడైనా మనకోసుటి లక్ష్యయ్యదగ్గర అప్పు తెచ్చుకొని పంటలో యిస్తుంటాను- ఆయన ఏరాత్రి అప్పుకావలసి వచ్చినను యిస్తుంటాడు- సహకార సంఘంలో 6 మాసములు తిరుగవలసివస్తుంది-

రామిరెడ్డి నాకు చాల స్నేహితుడు- తండ్రి తాతల నాటినుండియు అనుబంధముగా వ్యవసాయము చేసేవాడు- ఇటీవలనే ఎకరము ఒక్కంటికి 2వేలు3వేలుధరలుపెట్టి మాగాణి సంపాదించినాడు- ఆయన యెడ్లను కొనడు- అవులను బాగా పోషిస్తాడు- ఆయన ఇంట్లోనే కోడెలు పుట్టుతవి- బీళ్ళలో కొంతభూమి అవులకొరకు కొంత భూమి యెడ్లకొరకు యేర్పాటై ఉంటుంది- ఒక బీడు శ్రేష్ఠమైనది ఉన్నది- ఆ బీడులో పాడిఖర్రెలు మేసివచ్చినట్లయితే సాయంత్రముకే గిడ్డెడు పాలు ఎక్కువ యిస్తవి- ఆ బీడు అయనకు గల 60, 70 ఎకరముల మధ్యనున్నది. అందులో పాటు చేసే ఎడ్లు మేస్తవి. ఆయన మేత బాగా పట్టిన సంవత్సరము ఎవరైనా మంచి స్నేహితుల రెండు జతల ఎడ్లను పుల్లరికి తోలుకుంటాడు. కాని ఆయన ప్రత్యేక బీడు భూమిలోనికి మేయనీయడు. లేత గడ్డి పెరుగుచున్నప్పుడు ఏడాది రెండు ఏంట్ల కోడెదూడలను మేపుకుంటాడు. ఒకానొకప్పుడు పయను గిత్తలను జొన్న పంట చేను దగ్గర కట్టేయించి కంకుల జాడును మేపిస్తాడు. గిత్తలు బాగా బలుస్తవి. ఆయన బీళ్ళలో తుమ్మలున్నవి. ఒక మానం రోజులు యిద్దరు మనుష్యులు తుమ్మకాయ కొని ఎడ్లను మేపుతుంటారు. ఆయనకు వడ్లు జొన్నలు, పెసలు, కందులు, చేరుశనగ కాయలు, ప్రత్తి, పొగాకు, మిరపకాయ, మొక్కజొన్న పరటలు పండుతవి. కళ్ళముల వద్ద దేముళ్ళకు, బ్రాహ్మణులకు, బీదవాండ్లకు గింజలు దర్మం చేస్తాడు. పసిపాటలవాండ్లకు యిస్తాడు. మామిడిపండ్లుకూడ ఉన్నవి. పండ్లు తింటాడు; పంచిపెట్టాడు- కావలసినంత తాటాకు ఉన్నది- అందులో కొంత అమ్ముకుంటాడు. కొంతస్నేహితులకిస్తాడు. పద్యపాసనిషేధమునకు పూర్వము కొన్ని తాటిచెట్లను చెట్టు ఒక్కంటికి 6 రూపాయల చొప్పున కీతకు యిచ్చినాడు. గాంధీగారి అసహాయోద్యమము ప్రారంభమైనపిదప కీతకిచ్చుట మానివేసినాడు. ఆయన అనుభవజ్ఞుడు- విద్యావంతుడు. అధికారులను ఆశయించడు. అయన ఒకసారి ట్రాక్టరుతో భూమిదున్నించినాడు. ట్రాక్టర్లవలన భూమి సేద్యం చేయించవలేననిఅయిల్ ఇంజనులను తీసికొనవలెననియును, విరిచిగా ఎరువులను తీసికొని భూములలో వేయవలెనని చెప్పుచుంటాడు కాని ప్రభుత్వమువారు ట్రాక్టర్లమనప్లయచేయుట లేదని ఎరువులుయివ్వటంలేదని అంటాడు. ఆయన తన స్వంతడబ్బుతో అవకాశమునుబట్టి పనిచెగ్గించుకుంటాడు- పెద్దరైతులకు ప్రభుత్వం వారు సహాయముచేస్తే రెండింతలు, మూడింతలు ఆహారోత్పత్తి చేయగలరని చెప్పుచుంటాడు-

ప్రస్తుతము సేద్యంచేసే రైతులకు సహాయముచేసి సంపదనువృద్ధిచేయుటయే ప్రభుత్వ కర్తవ్యముగా? వారి కట్టుబట్టలో జీక్యంకలుగచేసి కొనుట ప్రభుత్వధర్మం కాదంటాడు. నేను నా 5ఎకరములభూమిని సహకారసంఘములో చేర్చుటకువెనుకాడుచుండగా రామిరెడ్డివంటి పెద్దరైతు మనవంటివాండ్లను చేర్చుకొనిఆయన స్వాతంత్ర్యమును కోల్పోవుటకిష్టపడుతాడా అని సందేహముతో చెప్పెను.

అందుపైన బుడబుక్కల రామన్న లేచి పెద్దభూస్వాములు తమభూములను సహకారసంఘములో చేర్చకపోతే సర్కారువారు ఏ ఒక్కరికి ట్రాక్టరుగాని, ఎరువులుగాని, విత్తనములుగాని యివ్వకుండా చేస్తారట- ఇంతేకాకుండాసహకారసంఘంలో చేరితీవవలెననిశాసనముచేస్తారట-అప్పుడు వారు అతకలను పెద్దపెద్ద ఎడ్లను ఎక్కువమంది జీతగాండ్లను తీసివేసి భూములు సంఘాలద్వారా దున్నించుకొని మాతోపాటు ఒకటి రెండతకల పాళ్లు తీసికొనవచ్చునన్నాడు-

ఇంతలో కంసాలి వీరబ్రహ్మంలేచి ఇకముందు అవులబిళ్ళు, ఎడ్లబిళ్ళు, కాయగూరలతోటలు ఉంచుకొని జీవనోపాధి అనుభవించకూడదు- జీవనుకూడ మాతోపాటు లెక్కప్రకారముగా పంచుకొనవలసి యుంటుంది. అన్నాడు-

మేదరి వీరేశం లేచి శిష్యాలో, చైనాలో ఈవిధముగానే సోషలిస్టు పద్ధతులు ఉన్నాయంటారు- నమ ప్రభుత్వంకూడ సోషలిస్టుప్రభుత్వం కాబోతుందిగదా! కాబట్టి సహకారవ్యవసాయమే శరణ్యమన్నాడు-

నాగిశెట్టి లేచి సహకారసంఘాలను నడిపేటందుకు సర్కారువారు తమ డబ్బు నుంచే ఒకఅధికారినికూడ ఏర్పాటుచేస్తారట. అప్పుడు అందరు చెప్పినట్లువింటారు అన్నాడు-

కోటయ్యచౌదరిలేచి మా మిరపతోటలో వంకాయలు, బీరకాయలు, బెండకాయలు, సొరకాయలు, టమాటోలు కాస్తవి- నాభార్యతప్ప ఇంకెవరూ కోసేవీల్లేదు- అమెఆకాయలను ఇంట్లోవాడడమేగాక ఐదుమిత్రులకు నంపుతుంది- దానధర్మంచేస్తుంది- మీరు అతోటలోనికి రావటానికి నాభార్య ఇష్టపడుతుందా? అప్పుడు అందరూకలసి రామిరెడ్డిదగ్గరకు వెళ్ళినారు- రామిరెడ్డి చదువుకున్నవాడు గాంధేయ కాంగ్రెసువాది అనియును, శాంతస్వభావుడనియును అంటారు- ఆయన చాలామంది అనుభవజ్ఞులు సహకార వ్యవసాయసంఘాలు బాగుపడవనిన్నీ "బారాభాయాకఖేతి" అనే సామెత సార్థకమగునన్నాడనిచెప్పుచూ ఈమహత్తరవిషయమునుగూర్చి పదపులలోలేనిఅనుభవజ్ఞులతోనం ప్రదించి నిర్ణయించుకుంటానన్నాడు. రామిరెడ్డి

గాలిబుసాహెబు లేచి "హకుం హకీం మదగ్ముఫాద్" అనేనంగతులు మరచిపోవద్దని అన్నాడు-

మొత్తముమీద యిదివరలో భారత ప్రభుత్వ విధానాలను రామరాజ్యముగా నుండవలెనని మహాత్ముని మాటలనునమ్మి వేలాదిరూపాయలను ఖర్చుపెట్టి భూములను సంపాదించి వ్యవసాయాభివృద్ధిచేసి నేడు చేతులు కడుగుకొనుట కాలవిపరీతము అని రామిరెడ్డి అన్నాడు.

దైవాజ్ఞకు మేతలేదు- రైతులకు దైవమేదిక్కు- చూదగలడు అని నిట్టూర్పు విడచినాడు-

గోలకొండ గ్రంథాలయం

[1] అశోకవనము:

[2] భద్రాద్రి రామదాసు:

[3] కురంగి:

మూడు పద్య గ్రంథాలు కర్త, కవి తాళపత్రనిధి పంగిడి రామచంద్రరావు, ప్రకాశకులు: రామచంద్ర కవితాకుటీరం బాడీపేట, గుంటూరు, వెల: [1] రూపాయి పావలా. [2] రూపాయి, [3] అర్ధణాలు

తక్కువ శక్తి కవితాధారాశుద్ధి కలిగిన యీ రచనవల్లో కథాప్రాశస్త్యం, వర్ణనా వైచిత్రి, ఉక్తివైశిష్ట్యమున్నగు విశేషాల దృష్ట్యా గ్రంథాలు పైన పేర్కొనబడిన వచనప్రకటనకే చెందుతాయి

'అశోకవనం' సుందరకాండం తర్వాత గారకు తెలుగుపద్య చిత్రణ: మోడరన్ పొయిటి [విశ్వవిద్యాలయాల దృష్టిలో] విభాగం క్రిందికి రాగల రచన. 'భద్రాద్రి రామదాసు' గ్రంథంలోప్రకిత పేరుమట్టి సువిదితం [గోవన్న చరిత్ర] హృదయమైన శైలి పాఠకులని ఆకర్షించగలదు ఆధునిక పేమగా ధను పద్యీకరించడానికి రచయిత కనిపించిన అనుగ్రహ వచనమే 'కురంగి' సిద్ధుడైన రచనాధోరణి, లలితమైన భావాశుద్ధి, విశిష్టమైన కవితాశక్తి 'మూడింటా ద్యోతక మౌతాయి

అయితే ఇవి [1] 1933. [2] 1925, [3] 1924 నాటి రచనలు. రచయితలోని కావ్యత్వ ప్రతిభకు ఇవి మాత్రం నిదర్శనాలు. రచన పద్ధతికి ఒక పద్యం:

ఒడలుప్పొంగగ గుండె నీరువడె రౌద్రోత్సాహనానంద చంద్రుడు కారంతిందుల కింపుమంచు మునులల్ దోడ్తోడ వర్షించెనా విశ్వకన్యట్టిన సంకరంబు మదిలో. విభీషణ్ తల్లడంపడె గీకుండు విదేహరాజు తన యాగ్రహ్నోరు కట్టంబులన్.

శ్రీ వేంకటేశ్వర స్తవము:

పద్యాలు, రచన: చిపుకుల సీతారామశర్మ [గుంటూరు] తిరుపతి వేంకటేశ్వరుని గూర్చి వ్రాసిన యీ పద్యాల్లో భావం, కవిత, శైలి కన్న భక్తి ఎక్కువ కనిపిస్తుంది.

[1] సహకార వ్యవసాయం ఉత్పత్తిని పెంచగలదా?

[2] ఆదాయం పెంచగలదా?

[3] నిరుద్యోగాన్ని తొలగిస్తుందా?

[4] దున్నేవానికి భూమిలేదా?

[5] భవిష్యత్ భారత సమన్వయం-

రచన: ఎన్- విజయరాజకుమార్, విజయవాడ్లి కేషన్స్, దయానందవీధి, తెనాలివారి ప్రచురణ, మొదటి నాలుగింటి వెల ఒక్కొక్కటి పావలా, ఐదోది అర్ధరూపాయి.

ఇవన్నీ రాజకీయ కరపత్ర గ్రంథాలు ఈనాడు దేశాన్ని ద్వేషాకరిస్తున్న రాజకీయ సమస్యగా తయారైన [లేఖకయారుచేయబడుతున్న] సహకార సేద్యాన్ని గురించి విభిన్న దృక్పథాలను యీ గ్రంథాల్లో రచయిత చర్చించి సహకార సేద్యం మనకు పనికిరాదని తేల్చడానికి ప్రయత్నించారు.

దేశాహార సమృద్ధిని ఆర్థిక ప్రగతిని ఉద్దేశించి తేలికిన సహకార సేద్య సిద్ధాంతం ఇప్పుడు రాజకీయ సమస్య అయి కూర్చుంది. కొత్తపద్ధతిని ప్రతిపాదించినప్పుడు ఎప్పుడూ వైముఖ్యం, ప్రాతికూల్యం మామూలే, ఇది చరిత్ర ప్రసిద్ధమైన సత్యం గట్లులేని వ్యవసాయం కష్టలేని శాఖీలాటిదని రాజకీయవాదులు ఎంత ఉచితవిమర్శ చేసినప్పటికీ సహకార సేద్యం ప్రజలు నిజాయితీపరులైనవారు విజయవంతం కాగలదు రాజకీయ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అధికార్లకు నిజాయితీని ప్రబోధించడానికి బదులు దేశానికి ఉద్దిష్టమైన కొత్తసిద్ధాంతాలు ఆధారం చేసుకొని తమ నాయకత్వపు విలువను పునాదులు దట్టించుకోడమో, తమకు స్థానం కనిపించనప్పుడు మరో పార్టీలు స్థాపించుకోడమో ఇలా ప్రయత్నించడం దురదృష్టం.

సహకార సేద్యం వాద వివాదాల మధ్య ఉన్నదేగాని అనుభవ ప్రతిపాదన మాత్రం కాదు ఆ సిద్ధాంతాన్ని విమర్శించడంకూడా ఊహించి చేసేపనే. అటువంటి ఊహలు అపోహలు ధారం చేసుకున్న లెక్కలు కొన్ని యీ కరపత్రాల్లోనూ ఉన్నాయి. ఈ విమర్శలు ప్రతిపాదనలు లాధారం చేసుకు జరిగినట్లే కనిపిస్తాయి అని వ్యావసాయిక అనుభవాన్ని పుస్తకంలోకుక్కినట్లుగా కనిపించవు

అయినా రెండో పక్షాన్నికూడా అవగతం చేసుకోవలసిన అవసరం ఉంది కనుక యీ కరపత్రాలు చదువదగినవే సులభశైలి - కథనం బాగున్నాయి.

ఐదోపుస్తకం 'భవిష్యత్ భారత సమస్యలు' నేతాజీ టోకియో ఉపన్యాసానికి తెనిగింపు ఈనాటికీ పనికివచ్చే కొన్ని అమూల్యాభిప్రాయాలను వెల్లడిస్తూ నేతాజీ ఆనాడు ఆలోచించడం ఆయన దూరదృష్టికి నిదర్శనం ఇదొక చారిత్రక పత్రంవంటిది.

గీతామృత:

పదము తుహరాదాయ రచన: సదానంద. ప్రకాశకులు: శ్రీ గీతా ప్రచారసమితి, చేర్యాల, వరంగల్లు జిల్లా- వెల రూపాయి పావలా.

భగవద్గీతను గూర్చిన మరో గ్రంథమిది, పాడుకోడానికి వీలుగా తొహరాల్లో ఉంది.

యజ్ఞోపవీత రహస్యం:

రచన: పం. పా. శేషాచలాచార్య ప్రకాశకులు: వైదికసాహిత్యప్రచార సమితి, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాదు- వెల మూడణాలు.

పుస్తకంలోని విశేషం పేరులోనే తేలిపోతున్నది- జందెము తయారు చేసేపద్ధతి, ఆ పద్ధతి వెనుకగల విశిష్ట వైదిక తత్వాలు, మంత్రాలు — వాటి అర్థాలూ ఇందులో సులభశైలిలో వివరించబడ్డాయి.

చిత్రసీమ

డాక్యుమెంటరీ వర్ణ చిత్రాలు

జూలై తర్వాతి 6 మాసాల్లో, భారత ప్రభుత్వ సమాచారశాఖవారు, 12 డాక్యుమెంటరీ వర్ణచిత్రాల విడుదల చేస్తారు. అవేమంటే రాజ్‌మహల్, భారత దర్శనము, కోహిమా, హిమాచల్, తీయని బంగారం, సైనిక దళాధికారుల ప్రీ కమిషన్ శిక్షణ, తాటిబెల్లం, రాధాకృష్ణ, కథకళి, వైకౌంట్, అడవులు, ధర్తీ-కీ-యుంకార్ చిత్రాలు. ఈ కడపటి చిత్రం పూర్తి నిడివిగల ఫీచరు ఫిలిము. ఇందులో భారత దేశంలోని జానపద నృత్యాలనన్నింటినీ ఈస్టరన్ కలర్‌లో చూడవచ్చు.

తాజ్ మహల్ డాక్యుమెంటరీ చిత్రం, జూలై 3 వ తేదీ విడుదల చేశారు.

‡ ‡ ‡

మాస్కో అంతర్జాతీయ

నల్లగొండ ఉద్యోగ సాధక కేంద్రం

నిరుద్యోగులకు ఉద్యోగాలు రూపించడంలో సాధించిన ప్రగతి

నల్లగొండ, జులై 5

1957 సంవత్సరంలో నల్లగొండ లో రాష్ట్ర స్థానిక వ్యవహారాల శాస్త్రీయ శాఖల మంత్రి శ్రీ టి. సంజీవయ్య గారిచే ప్రారంభింపబడిన ఎంప్లాయ్ మెంటు ఎక్స్ఛేంజి తృప్తికరమయిన ఫలితాలను ఇస్తున్నది. ఈ జిల్లాలో చాలా మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు యివ్వటం ద్వారా- నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తున్నది. ఉద్యోగంకోరుకు ప్రాకలాడే పట్టభద్రుల అభిరుచినిబట్టి తత్తదుచితోద్యోగాలను ఇప్పించడం ద్వారా ఈ సంస్థ కృషి చేస్తున్నది.

దీనిలో 1958-59 లో చాలా మంది తమ పేర్లను రిజిస్టరు చేయించుకున్నారు. వీరిలో 690 మందికి పేరు పేరు ఉద్యోగాలకు సిఫార్సుచేయటం జరిగింది. ఈ కాలంలో 1050 ఖాళీలు ఉన్నట్టు వివిధ సంస్థలు సూచించాయి.

ప్రతిరోజు సా॥ 2-30 గం॥
ఒకే ఆట.
2 వ వారం
6-7-59 నుండి 9-7-59 వరకు
సాహస వీరుడు
తారాగణం:
ఎన్. జి రామ్‌చంద్రన్
- భానుమతి, పద్మిని-
అశోక్ టాకీస్
హైదరాబాద్
(Nima)

స్థానిక వార్తలు

వ్యవసాయమంత్రి శ్రీ పెద్ది రెడ్డి నిమ్మారెడ్డి 10వ వనమహోత్సవాలకి జులై 7వ తేదీ ఉదయం 9 గంటలకు రాజేంద్రనగర్ హిమాయత్ సాగర్ పారెస్టు నర్సరీలో ప్రారంభోత్సవం చేస్తారు.

ఈనెల 10వ తేదీన ఉదయం 10-30 గంటలకు ఎగ్జిబిషన్ గ్రౌండ్సులో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక సమస్యలనుగూర్చి జరుగు విద్యార్థి గోష్ఠిని సి. పి- దేశముఖ ప్రారంభిస్తారు. ఈ గోష్ఠికి పి- సి- జి- బాబు అధ్యక్షత వహిస్తారు. ఆంధ్ర ప్రదేశ్ నిర్వోదయ మండలి ఏర్పాటుచేసే ఈ కార్యక్రమం జులై 10వ తేదీవరకు కొనసాగగలదు

ఈనెల రెండవ వారములో ఆంధ్ర ప్రదేశ్ టిబెట్సు స్పోర్ట్సులోర్డు ఉపాధ్యాయులకయి కారమ్స్ లో సింగిల్ మరియు డబుల్స్ పోటీలు జరుపదలుస్తున్నది- ఈ పోటీలకు ఎంట్రీల పంపుకొన వలసిన ఆఖరు తేది. జులై 8- ఇందు పాల్గొనదలచువారు అబ్దుల్ మజీద్ హెడ్మాస్టర్ సి. పి. ఎస్. గోపామహల్ ను పాఠశాల పని చేయు దినములలో సాయంత్రం 5నుండి 6 లోగా కలుసుకొనవచ్చును.

శ్రీ వికారినామ సంవత్సర ఆషాఢ శు॥ 2 బుధవారం అనగా 1959 సం॥ జులై 8వ తారీకున నికిం ప్రాబాదు నందు జనరల్ బజారులో స్థాపింపబడియున్న శ్రీ జగన్నాథ స్వామివారి దేవాలయమున ప్రతి సంవత్సరము జరుపబడుచున్న రథోత్సవము జరుగగలదు- ఉదయం 12 గంటలమండి రాత్రి 10 గంటల వరకు స్వామి దర్శనానంతరము తీర్థప్రసాదములను భక్తులు స్వీకరించ వచ్చును-

అత్యుత్తమమైన పర్ ఫ్యూమ్డ్
777 పర్ ఫ్యూమ్డ్ క్యాస్టాయిల్
కేశముల ప్రకాశవంతముగాను మరియు నల్లగాను మార్చును.
కామినీ పర్ ఫ్యూమ్డ్ కోకోనట్ ఆయిల్
* వెంట్రుకలు రాలుట ఆగును.
* మెదడుకు చల్లదనము నిచ్చును.
* జుట్టును మృదువుగా నుంచును.
* నేడే ఒక సీసా కొనండి:
KAMINIA Cocoanut Oil
మహారాష్ట్ర, హైదరాబాద్ & ఔరంగాబాద్ లకు
సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
హిందూస్తాన్ ట్రేడర్స్
69, శుక్రవారపేట, సిటిపోస్టు వెనుక పూనా-2.
తయారుచేయువారు:
ఆంగ్లో ఇండియన్ డ్రగ్ & కెమికల్ కంపెని
192, తేక్‌వాడి మెయిన్ రోడ్, బొంబాయి- 4.

16 వ సంయుక్త వారము
ప్రసాద్ ఆర్టు పిక్చర్స్ వారి
ఇల్లరికం

నాగేశ్వరరావు, జమున, రేలంగి, గుమ్మడి, రమణారెడ్డి, వి ఎస్.ఆర్, గిరిజ
కమల్ & రాజేశ్వర్
హైదరాబాద్. సికింద్రాబాద్.
నేడు 3 ఆటలు :- 3-15, 6-00 మరియు 9-30.
మరియు రాజరాజేశ్వరి - వరంగల్.
(Nima) నవయుగ రిలీజ్.

టిబెట్టు - రాకుమారి వెన్ చెంగ్

(టుంగ్ చిన్ - హువా)

ఏడవ శతాబ్దంలో టిబెట్టు రాజు స్రోన్త్సన్ గంపోకు టాంగ్ రాజవంశానికి చెందిన రాకుమారి వెన్ చెంగ్‌ను ఇచ్చి వివాహం చేసినప్పుడు చైనీస్ సిల్కు, గుడ్డల్ని 'ఆర్టు' కాగితాన్ని సిరాతయారుచేసే ప్రవీణులను వ్యవసాయ ప్రవీణులను రాకుమారికి అతఃపురంగా ఇచ్చివంపించడం జరిగింది. చారిత్రాత్మకమైన యీ కలయిక హన్ జాతీయులనూ టిబెట్ ప్రజలనూ మధ్య స్నేహసంబంధాలను బలపర్చింది. టిబెట్ ఆర్థిక విధానం పైనా సంస్కృతిపైనా గొప్పప్రభావాన్ని కలుగజేసింది.

రాజపరివారమధ్య యేర్పడిన యీ కలయికనుగురించి టిబెట్ ప్రజలు నేటికీ గూడా యెన్నెన్నో కథలను చెప్పుకొంటుంటారు. స్రోన్త్సన్ గంపో తన భార్య గౌరవార్థం లాసా నగర మధ్యస్థంలో జొఖాన్ ఆరామాన్ని నిర్మించాడు. బహు సుందరమైన యీ కట్టడం చాలా ప్రఖ్యాతిని గాంచింది- స్రోన్త్సన్‌గంపో బలవంతుడైన రాజు తన రాజ్యాన్ని చక్కగా పాలిస్తుండేవాడు. తన దేశంలోని వివిధ తెగలను ఒకజాతిగా ఐక్యపర్చి, తర్వాత టాంగ్ రాజ వంశంతో వియ్యం పొందాడు. చైనాదేశ మహానగరకతను సంతరించుకొన్నాడు.

ఈ టిబెటియన్ రాజు నూనూగు మీసాల నూత్న యౌవనంలోఉండగా చైనాదేశపు లైట్సుంగ్ మహారాజు సోదరుని కుమార్తెయొక్క ముగ్ధ సౌందర్యాన్నిగురించి విన్నాడు. ఆమెను పరిణయమాడాలని యెందరెందరో రాజులు ప్రయత్నించారు. కాని చైనీస్ మహారాజు ఆమెను అత్యంత ప్రతిభావంతుడు, వివేకవంతుడు అయిన వానికెఇచ్చి వివాహంచేస్తానని ప్రకటించాడు కాని టిబెటియన్ రాజు యేమాత్రమూ వెనుకాడకుండా తన మంత్రి గువెర్‌కు వందమంది యోధులను తోడుగాయిచ్చి చైనీస్ మహారాజుకు తన అకాంక్షను తెలియజేయను పంపించాడు. గువెర్ తన వెంట ముత్యాలు, వజ్రాలు, బంగారం మొదలైన విలువగల వస్తువులను కానుకలుగా పట్టుకొని బయలుదేరాడు-

గువెర్, అతని అనుచరులు యెన్నెన్నో కష్టాలను యెదుర్కొని చిట్టచివరికి చైనా రాజధాని చాంగన్‌కు చేరుకొన్నారు. ఇలువంటి సందేశాలతోనే మరి నాలుగు రాయబార వర్గాలు వచ్చిఅప్పటికే రాజధానిలో ఉన్నాయి- అందువల్ల లైట్సుంగ్ మహారాజు వచ్చిన ఐదుగురు రాయబారుల మధ్య పరీక్ష పెడతాననీ, అందరిలోకి తెలివైన రాయబారి యజమానికే రాకుమారి వెన్ చెంగ్‌ను ఇచ్చి వివాహము చేస్తాననీ అన్నాడు.

మహారాజు పంకరటింకతగా మధ్య రంధ్రంఉన్న గుండ్రాయంత ముత్యాన్నొకదానిని తెప్పించి, అందులో దారం యెక్కించుమని అన్నాడు. మొదటి నలుగురూ దారం యిక్కించలేకపోయారు, తర్వాత గువెర్ వంతు వచ్చింది. గువెర్ ఒక చీమను తీసుకొనివచ్చి దాని నడుముకు దారాన్ని కట్టాడు. అలా దారాన్ని కట్టిన చీమను ముత్యపు రంధ్రంలోఉంచి, మూడుసార్లు నోటితో ఊదాడు. చీమ నెమ్మదిగా రంధ్రంగుండా ప్రాకుకొంటూ రెండవ వైపునుండి దారంతో నహా వచ్చింది.

తర్వాత మహారాజు 100 ఆడ గుఱ్ఱములను, వాటి దూడలతో నహా తెప్పించాడు. గుర్రాలనుండి, వాటి దూడలను వేరు చేయించి, ఏయే దూడలు ఏయే గుర్రాలవే కనిపెట్టుమని ఆ ఐదుగురు రాయబారులనూ కోరాడు. మొదటి నలుగురు రాయబారులు గుర్రాల రంగులనూ, లక్షణాలనూ, దూడల రంగులనూ, లక్షణాలను యెంతో శ్రద్ధగా పరిశీలించి చూస్తూ, ఏయే దూడలు ఏయే గుర్రాలవే కనిపెట్టడానికి విశ్వప్రయత్నాలు చేశారు. కాని యేమీ లాభంలేకపోయింది. ఇలా వాళ్ళు ప్రయత్నిస్తున్న సమయంలో గువెర్ వెళ్ళి గుర్రాల కాపరితో బాతాఖానీ ప్రారంభించాడు. గుర్రాల కాపరి గువెర్ నిరాడంబరత్వానికి చాలా సంతోషపడి, అతనికి ఒక చిన్న సలహాను ఇచ్చాడు. సలహాను పొందిన గువెర్ తన వంతు వచ్చినప్పుడు ఆరాత్రికిగుఱ్ఱపుదూడల నన్నింటినీ వేరుగా కట్టివేసి పాడిచనగలను మాత్రమే వాటికి పెట్టి నీటిని ఒక్కచుక్కయినా త్రాగనివ్వవద్దన్నాడు- మర్నాడు ఉదయమే ఆ గుఱ్ఱపు దూడలను విప్పేటప్పటికి ఏగుఱ్ఱపుదూడలు ఆగుఱ్ఱంవద్దకు చేరుకొని, పాలు కుడువసాగాయి-

ఇలా మొదటిరెండు సమస్యలను ఒక్క గువెర్ మాత్రమే తీర్చగలిగాడు- తర్వాత చివరి పరీక్షవచ్చింది. మహారాజు రాకుమారి వెన్‌చెంగ్‌తో పాటు ఆమె చెలికత్తెలను రెండు వందల యూపై మందిని రాకుమారి లాగే ఒకేవిధమైన దుస్తులు, ఒకేవిధమైన నగలతో అలంకరింపజేశాడు- అనుందరాంగులలో రాకుమారి యెవరో కనిపెట్టుమని మహారాజురాయబారులను అడిగాడు- ఎంతపరీక్షగా చూచినా అసుందరాంగులలో రాకుమారి యెవరో కనిపెట్టడం గువెర్‌కు గూడా చాలా కష్టమయిపోయింది. అప్పుడు గువెర్‌కు తాను విదిదిచేసిన గృహయజమాని భార్య ఒకప్పుడు రాకుమారికి చెలికత్తెగా పనిచేసిందన్న విషయం జ్ఞాపకానికి వచ్చింది- గువెర్ ఆమెనహాయాన్ని అర్థించాడు- స్రోన్త్సన్ గంపో నద్దుబాలనుగురించి వినిఉన్న ఆమె రాకుమారిని యెలా గుర్తించాలో తెలియజేసింది- గువెర్ రాజభవనానికి వెళ్ళి అనుందరాంగులలో ఒకతెను రాకుమారిగా గుర్తించాడు- ఆమె ఎడమబుగ్గకైన ఒక మబ్బుగుర్తు, కుడిబుగ్గపైన ఒక పద్మంగుర్తు ఉన్నాయి- నొనటిమధ్య ఒక ఎఱ్ఱనిచుక్క, దానిలో ఒక సూక్ష్మమైన బుద్ధునివిగ్రహము అగుపడ్డాయి- ఆమెరాకుమారి-

టిబెట్‌రాజు తన రాయబారిని యెన్నుకొనడంలో యెంతటి వివేకాన్ని చూపాడో గువెర్‌తెలివితేటలపల్ల మహారాజుకు రుజువయింది- రాకుమారి వెన్‌చెంగ్‌ను టిబెట్‌కు సాగనంపడానికి యేర్పాట్లను చేయుమని లైట్సుంగ్ మహారాజు ఆజ్ఞాపించాడు- గృహోపకరణ వస్తువులు, విలువైన మూలికలు, ఖనిజాలు, చైనీస్‌మహాకావ్యాలు, చరిత్రగ్రంథాలు, సాంకేతిక గ్రంథాలు, కళలు, చేతిపనులకు సంబంధించిన గ్రంథాలు, వివిధ శకాల వాద్యాలు, వరి, గోధుమ మొక్కలు, పట్టుపురుగులగుడ్డు, సుందరమైన ఒక బుద్ధవిగ్రహమురాకుమారికి అరణంగా టిబెట్‌కు పంపించబడ్డాయి. అనేకమంది సేవకులు, వేతి పనుల ప్రవీణులుగూడా వెంట పంపించబడ్డారు.

లాసాకు చేరుకున్న తర్వాత రాకుమారి వెన్‌చెంగ్‌కూ. స్రోన్త్సన్‌గంపోకు క్రీ॥ శ॥ 641 లో వైభవంగా వివాహం జరిగింది- చాలా సంవత్సరాలపాటు జీవితాన్ని ఆనందంగా గడిపారు. ఉభయులు టిబెట్ ప్రజల సంక్షేమం కోసం తమ శక్తి నంతా ధారబోసి పని చేశారు, రాకుమారితోపాటు టిబెట్‌కు వచ్చిన హన్ జాతి ప్రవీణులు టిబెట్ ప్రజలకు సేద్యం చేయడం, వ్యవసాయ పనిముట్లను చేసుకోవడం, బట్టలు నేయడం, భవనాలను నిర్మించడం, కాగితాన్ని తయారు చేయడం, లోహపు వస్తువులను తయారు చేయడము మొదలైన పనులను నేర్పారు.

జొఖాన్ బౌద్ధారామము నిర్మింపబడుతున్న కాలంలో ఒకనాడు రాకుమారి వెన్‌చెంగ్ అక్కడికి చూడడానికి వెళ్ళిందట. పని చేయుచున్న కార్మికులంతా ఆమె సౌందర్యాన్ని చూచి మంత్రముగ్ధులైపోయినట్లు అలానేఉండిపోయారట. సింహద్వారం కోసం సింహాలను చెక్కుతున్న ప్రధాన శిల్పి మైమరచి పోవడము వల్ల, చేయి పొరబడి సింహము ముక్కును విరగగొట్టేశాడట. అందువల్లనే ఇప్పుడు మనకు ఆ బౌద్ధ ఆరామములోని సింహ విగ్రహాలకు ముక్కులు కనబడవు.

జొఖాన్ బౌద్ధారామ నిర్మాణము పూర్తయిన తర్వాత రాకుమారి వెన్‌చెంగ్ తన వెంట కొనివచ్చిన బుద్ధ విగ్రహాన్ని అందులో ప్రతిష్ఠింపజేసి, పూజించడం ప్రారంభించింది. తరుచు రాకుమారి జొఖాన్ ఆరామమునకు వచ్చి టిబెట్ ప్రజలకు తన మాతృ భూమిని గురించి, ఆ దేశ ప్రజల జీవిత విధానాలను గురించి ఉపన్యసిస్తుండేవట. ఆమెకు బౌద్ధ మంతంలో గల గట్టి విశ్వాసం ఫలితంగా స్రోన్త్సన్‌గంపోకుకూడా ఆ మతంపట్ల విశ్వాసం యేర్పడింది. దాని ఫలితంగా బౌద్ధమతం టిబెట్‌లో ప్రచారమయింది. ఈనాటికి గూడా టిబెట్‌లోని బౌద్ధమతస్థులు సంవత్సరానికొకసారి జొఖాన్ బౌద్ధ ఆరామానికి యాత్ర వెళ్ళుతుంటారు. రాకుమారి వెన్‌చెంగ్ తాను స్వయంగా అక్కడ నాటిన విల్లచెట్లను పరిశీలించుకొని వస్తుంటారు.

టిబెట్ ప్రజలకు ఒక అక్షరమాలను సృష్టించి, వ్రాజ్ఞాపనను రూపొందింపజేయుమనికూడా ఆమె స్రోన్త్సన్ గంపోకు సలహానిచ్చింది. గంపో అలానే చేశాడు.

రాకుమారి వెన్‌చెంగ్‌కూ స్రోన్త్సన్ గంపోకు జరిగిన వివాహంద్వారా హన్ జాతివారికీ టిబెట్ ప్రజలకూ మధ్య స్నేహసంబంధాలుబలపడ్డాయి

ప్రాజెక్టుల నిర్మాణానికి వాడే యంత్రాలు

నాగార్జునసాగర్ శిక్షణ కేంద్రంలో ఉత్తీర్ణులయినవారికి సర్టిఫికెట్ల ప్రదానం

హైదరాబాదు, జులై 5

నేడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నాగార్జునసాగర్ డాము వద్ద లెక్కికల్ లెయినింగు సెంటరులో ఉత్తీర్ణులయిన 40 మంది విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లు బహూకరించారు. అభ్యర్థుల లెయినింగు కాలం ఒక సంవత్సరము. ముఖ్యంగా యీ లెయినింగు సెంటరులో విద్యార్థులకు భారీయంత్రములను భూమిని త్రవ్వేటప్పుడు ఎట్లు వినియోగించాలో నేర్పబడుతుంది- ప్రస్తుతం మన భారతదేశంలో యిట్టి లెయినింగు సెంటర్లు 3 మాత్రమే వున్నవి ఒకటి నాగార్జునసాగర్ డామ్ వద్ద, రెండవది రాజస్థాన్‌లో కోటవద్ద కలవు. కోటవద్ద లెయినింగ్ సెంటరు 1955 లోనూ, నాగార్జున సాగర్ డామ్ వద్ద సెంటర్ 1958లోనూ ప్రారంభించబడినవి.

ఇప్పటికి ఇందులో మొత్తం 174 మంది విద్యార్థులు శిక్షణ పొందారు. వీరిలో 120 మంది ప్రభుత్వం తరపున నిర్వహించబడే ప్రాజెక్టులలో పని చేస్తున్నారు మిగతావారు ప్రయివేటుగా నిర్వహింపబడే కంట్రాక్టర్ల వద్ద పని చేస్తున్నారు.

ఈ సెంటర్లలో వినియోగింపబడే అధునాతనమైన భారీయంత్రములు (ముఖ్యంగా భూమిని త్రవ్వటానికి ఉపయోగించేవి) యునైటెడ్ స్టేట్సు టెక్నికల్ కో ఆపరేషన్ మిషన్ ద్వారా సప్లయి చేయబడినవి వీటి ఖరీదు దాదాపు రు 14 లక్షలు. 5సంవత్సరాలకు పరిమితం చేయబడ్డ యీ లెయినింగు సెంటర్లు ఏటా రు. 2 1/2 లక్షల ఖర్చుతో నిర్వహించబడుచున్నవి దీనిని మరి ఒక 5 సంవత్సరాల కాలం పొడిగించటానికి ప్రభుత్వం ఆలోచించుతూంది

కేంద్ర ప్రభుత్వ ప్లానింగ్ - యిన్వెస్టిగేషన్ మెంబరైన శ్రీ యాదవ మోహన్ ముఖ్యమంత్రికి స్వాగతం యిస్తూ యిలా అన్నారు ప్రస్తుతం మనదేశంలో పెద్దపెద్ద ప్రాజక్టులు నిర్మాణంలో వున్నవి- వీటికి భారీయంత్రాలు యెంతైనా అవసరం మొదటి పంచవర్ష ప్రణాళికలో రు 900/-కోట్లుఅయింది. దీనికి మూడవ ప్రణాళికలో యింకా యెక్కువ కావచ్చును ఈ ప్రాజెక్టులమీద తని కోసం తెప్పించుకొను భారీయంత్రసామగ్రికి విదేశీమారకం అవసరం నదులమీద ఆనకట్టల నిమిత్తం రు. 50/- కోట్ల విలువగల యంత్రాలు అవసరమని అంచనా వేయబడినది.

ఈ యంత్రాలను వుపయోగించే సందర్భంలో చాకచక్యం నిపుణత అవసరం అని వారు అన్నారు. క్లిష్టమైన యీ యంత్రాలతో పనిచెయ్యటానికి యెంతో నేర్పు కావాలి నేర్పుతో యీ యంత్రాలను నడిపితే చక్కని ఫలితాలు కలుగుతవి.

భారతప్రభుత్వం యు-ఎస్- టెక్నికల్ కోఆపరేషన్ మిషన్‌తో ఒడంబడిక చేసుకొని యీ లెయినింగు సెంటర్లను నాగార్జున సాగర్ డాంలోనూ- కోటలోనూ నెలకొల్పింది.

తిరిగి క్రీ॥ శ॥ 710 లో రాకుమారి చెన్‌చెంగ్‌కూ, త్రిదెసోగ్రన్‌కూ జరిగిన వివాహంద్వారా అవి మరింత బలపడ్డాయి- అది మొదలుకొని యీరక్త సంబంధాలు నానాటికీ బలపడుతూనే ఉన్నాయి.

చిత్ర విజయానికి తోడ్పడే అంశాలు

"ఇల్లరికం" సంయుక్త శత దినోత్సవంలో నటీనటుల గోష్ఠి

హైదరాబాద్, జులై 5

కేవలం నటీనటవర్గం పేరు ప్రఖ్యాతులవల్లగాని, కేవలం కథాబలం వల్లగాని, కేవలం సాంకేతిక ప్రజ్ఞవల్లగాని చిత్రం ఎన్నడూ విజయవంతం కాజాలదనీ, యీ మూడూ సమ్మిళితమైన శక్తి వల్లనే విజయవంతమైన చిత్రంద్వారా ప్రేక్షకులు ఆ మూడు విభాగాలను అభిమానిస్తూ ఉంటారనీ యీ ఉదయం "ఇల్లరికం" సంయుక్త శతదినోత్సవానికి హాజరైన అర్థిస్టులు అభిప్రాయం వ్యక్తముచేశారు.

ప్రసాద్ ఆర్టు పిక్చర్స్ (ప్రయివేటు లిమిటెడ్) మద్రాసు, నవయుగ ఫిలిమ్స్, రాజేశ్వరి టాకీస్ (సికింద్రాబాద్), కమల్ టాకీస్ (హైదరాబాద్) ల సంయుక్తాధ్వర్యాన కమల్ టాకీస్ హాలులో విద్యామంత్రి శ్రీ ఎస్. బి. వి. పట్టాభి రామారావు అధ్యక్షతన జరిగిన "ఇల్లరికం" సంయుక్త (జంట నగరాలలో) శతదినోత్సవానికి నిర్మాత శ్రీ ఎ. వి. సుబ్బారావు, దర్శకుడు శ్రీ తాతినేని ప్రకాశరావు, నటకుమారి జమున, కుమారి గిరిజ, నటులు శ్రీయుతులు ఎ. నాగేశ్వరరావు, ఆర్. నాగేశ్వర్ రావు (ఆఫ్ హైదరాబాద్). గుమ్మడి, రేలంగి, రమణారెడ్డి వగైరాయ్యారు. అధ్యక్షులు శ్రీ పట్టాభి రామారావు చిత్రంలోని పటేటటుల నటనావిశేషాల్ని కథాంశాల్ని అభినందిస్తూ సుదీర్ఘ ప్రసంగం కావించారు. సమాజంగాఉండే సాంఘిక గాథలో అసహజ సన్నివేశాలద్వారా కూడా చిత్రాన్ని రక్తికట్టించే శక్తిని గురించి విద్యామంత్రి పేర్కొన్నే అంశాలు నటీనటుల కృతజ్ఞతోప న్యాసాల సందర్భంగాచక్కనిగోష్ఠిగా విన్యసించింది. అసహజం అనిపించే అపూర్వ అసాధారణ పని వేళాలతో ప్రేక్షకుల్ని రంజింపజేయడమే కళలోని ఒకర్థమో ఇదమని శ్రీ ఎ నాగేశ్వరరావు ప్రభృతులు సూచించారు.

శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి ప్రసంగిస్తూ మన సమాజంలో నైతస్యం లేదనీ నాటకీయమైన అనుభవాలు లేవనీ మనం ఇంకా కాశీమజిలీల నాటి యుగంలోనే నివసిస్తున్నాం కనుక చిత్రంలో అద్భుతాలు, సాహసాలు, మంచి-చెడుల నిర్ణీత ఘర్షణలు చూసి రంజిల్ల గలుగుతున్నామనీ మనకు సరైన కథలులేవనీ అభిప్రాయం వెల్లడించారు. నటులు ప్రజల మధ్య తిరుగరాదనీ ప్రజలకు వారిపట్ల ఉండే ఊహా విలువలు అందుల్లో పతిస్తాయనీ ఆయన పేర్కొన్నారు. శ్రీ గుమ్మడి ప్రజలకూ నటీనటులకు మధ్య సాన్నిహిత్యం ఏర్పడాలని భావించారు. శ్రీ తిక్కవరపు రమణారెడ్డి చిత్రాలను అభిమానించేవారి విద్యాసంస్కారాల స్థాయినిబట్టి అభిరుచుల భేదం మనదేశంలో ఉంటున్నంతగా విదేశాల్లో లేదన్నారు. శ్రీ ఆర్- నాగేశ్వరరావు, శ్రీ రేలంగి తమ పాత్రలద్వారా తమ వ్యక్తిత్వాలకు ఎదురయ్యే చిత్రసంఘటనలను ప్రస్తావించారు. గిరిజ, జమునలు కృతజ్ఞతలు వెల్లడించారు.

దర్శకుడు శ్రీ ప్రకాశరావు కథలో పటుత్వం నటీనటుల సామర్థ్యం, సాంకేతిక నిపుణుల సహకారం చిత్ర విజయానికి కారణాలని పేర్కొన్నారు.

నటీనటులకు సన్మాన పత్రాలు సమర్పించబడ్డాయి. కమల్, రాజేశ్వర్ టాకీసుల ఉద్యోగులకు 15 దినాల జీతం బోనసుగా ప్రకటింపబడింది. నటీనటులకు, నిర్మాత, దర్శకులకు ఎగ్జిబిటర్లకు, డిస్ట్రిబ్యూటర్లకు ట్రాఫీలు, కప్పులు బహూకరించబడ్డాయి [మా వి]

నేరాలు-శిక్షలు

నాటు సారాను తీసుకొని వెళ్ళుతున్న కారును అపుటకు చిలకలగూడ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఒక కానిస్టేబుల్ ప్రయత్నించి కొద్దిలో ప్రమాదాన్ని తప్పించుకొని బయటపడినారు

ఒక పోలీసుపార్టీ ఈకారును అమీర్‌పేటలో సికాఫలమండి రైల్వేస్టేషన్ వద్ద ఆపివేసినది. ఈకారునుండి సారా పోసే ఒక ట్యూబ్ స్వాధీనపరుచుకోబడినది. తర్వాత నూర్ మహ్మద్ అను కానిస్టేబుల్ కారులో ఎక్కి దానిని చిలకలగూడ పోలీస్ స్టేషన్‌కు తీసుకోపొమ్మన్నాడు. కాని డ్రయివర్ కారు స్పీడును హెచ్చించి కానిస్టేబుల్‌ను చాలాదూరం తీసుకొని వెళ్ళి క్రిందకోసివేశాడు- నగరపోలీసు ఈసంఘటనను గూర్చి దర్యాప్తు ప్రారంభించినది.

ఇద్దరు మార్వాడీల అరెస్టు

లైసెన్సులేకుండా తమ ఇండ్లలో గంజాయిని ఉంచుకొన్నందుకు కన్నయాలాల్, రామ్‌చందర్ అను బేగంబజారులోని ఇద్దరు మార్వాడీలను పోలీసులు అరెస్టుచేశారు. పోలీసులకు వీరివద్ద 200 రూపాయల విలువగల గంజాయి పట్టుబడింది. ఈ ఇద్దరు మార్వాడీ వ్యాపారస్తులు తర్వాత బెయిలుపై విడుదల చేయబడినారు.

రు. 8 వేల నగల అపహరణ

బేగంబజార్‌లోని ఒకఇంట ఈనెల 3వ తేదీరాత్రి కొందరు దుండగులు ప్రవేశించి దొంగ తాళపు చెవులతో పెట్టెలను తెరచి 3 వేల రూపాయల విలువగల నగలను అపహరించారు. ఈ చోరీ జరిగేటప్పుడు ఇంటివారు పైఅంతస్థులో నిద్రిస్తూ ఉండిరి.

పోలీసు కాల్పుల్లో మరణించిన వారి అంత్యక్రియలు

త్రివేండ్రం, జులై 5

నిన్నయిక్కడ చెరియత్తురలో జరిగిన పోలీసు కాల్పుల సందర్భంగా మృతిచెందినవారి మృతకళేబరాలను హాస్పిటల్ నించి ఊరేగింపుతో నిశ్శబ్దముగా జనసమూహం తీసుకొని పోయింది- ఈ మృతకళేబరాలను తెరియత్తుర చర్చి ఆవరణలో సమాధి చేశారు- ఈ కళేబరాలను రాజమార్గంగుండా తీసుకొనివెళ్ళేఅప్పుడు పౌరులు పూలను చల్లారు.

నగర వార్తలు

నగర పోలీసు సహకారసంఘ సర్వసభ్య సమావేశం ఈమధ్య పెట్టబరుజులో జరిగింది. ఈసమావేశానికి ఎ-ఎస్- డయిస్ అధ్యక్షత వహించారు. వచ్చే సంవత్సరానికి ఎమ్- అబ్దుల్ ఖాన్ అధ్యక్షులుగా ఎన్నికయినారు. మిగతా కార్యవర్గం ఈవిధంగాఉన్నది అబ్దుల్ రహమాన్ సయీద్ ఉపాధ్యక్షులు, టంకాల చంద్రరావు కార్యదర్శి, మహ్మద్ పర్వీద్దీన్ మజ్‌హార్ జాయింట్ సెక్రటరీ, జాహిర్ అలీషా కోశాధికారి. కార్యవర్గ సభ్యులుగా మరో ఆరుగురు ఎన్నికయినారు.

... ...

క్యాప్టెన్ వీరేందర్ ప్రకాశ్ స్థానే ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎ-డి-సి- గా క్యాప్టెన్ కృష్ణ నియమితులయినారు

... ...

చిక్కడపల్లిలో పబ్లిక్ పార్కు మరియు ఆటస్థలాలకై ప్రత్యేకించబడిన భూమిని అక్రమంగా ఆక్రమించినవారిని ఖాళీచేయించాలంటిగా కోరుతూ దాదాపు 60 మంది అలస్తీవారు హైదరాబాద్ నగర మునిసిపల్ కమీషనర్‌కు ఒక మెమొరాండాన్ని పెట్టుకున్నారు. ఆ స్థలాన్ని ఆక్రమించినవారు ఇప్పుడు దానిపై ఒకఇల్లు కట్టుకొంటున్నారట

లోక్ సహాయక్ సేనా శిబిరము

మెడ్చల్, జులై 5

జులై 20 నుండి ఆగస్టు 18వరకు మెడ్చల్ లోక్‌సహాయక సేనా శిక్షణాశిబిరము నిర్వహింపబడును సుమారు 500 మందికి శిక్షణ ఏర్పాట్లు జరుగుచున్నవి. ప్రభుత్వోపాధ్యాయ శిక్షణా పాఠశాలవద్ద ఈ క్యాంపు యేర్పాటు చేయబడుచున్నది.

సివిల్ ఏరోడ్రోం, బేగంపేట
ఆవరణలోనిగడ్డినోసికో కేలీజు హాక్కు విమానమై (1959 ఆగస్టు 1 నుండి ఏడాదివరకు) ఏరోడ్రోం ఆఫీసర్, బేగంపేట కార్యాలయములో 1959జులై 15వ ఉదయం 11 గంటలకు వేలంపాట జరుగునపాట పాడదలిచినవారు పరకు లమ పైకార్యాలయంనుండి పని చేయు దినాల్లో ఉదయం 11నుండి సాయంత్రం 4 లోగా తెలుసుకొనవచ్చును.
DA-100 (50)

ప్రకటన
సాంకేతిక విద్యాశాఖ, ఆంధ్రప్రదేశ్
నెల్లూరు జిల్లా గూడూరులోగల ప్రభుత్వ సిరమిక్ ఇన్‌స్టిట్యూట్‌లో 1959 జులై నుండి ప్రారంభింపబడుతున్న (1) పాటరీస్ అండ్ రిఫ్రాక్టరీస్, (2) గ్లాస్ అండ్ ఎనామిల్ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికై దరఖాస్తులు కోరబడుతున్నాయి కోర్సు మూడు సంవత్సరాలుంటుంది.
కనీసార్హతలు: కాలేజి కోర్సుకు అర్హతతో ఎస్. ఎస్. ఎల్. సి. లో ఉత్తీర్ణత.
వయస్సు: 15 ఏళ్ళపైబడి, 30 ఏండ్లలోపు
పాటరీస్ అండ్ రిఫ్రాక్టరీస్ కోర్సుకు 15 మందిని, గ్లాస్ అండ్ ఎనామిల్ కోర్సుకు 8 మందిని చేర్చుకుంటారు; వీరిలో మొదటి కోర్సుకు చెందిన 12 మందికి రెండోకోర్సుకు చెందిన 8 మందికి ఒక్కొక్కరికి నెలకు రు. 25/- చొప్పున స్టయిపెండ్లు ఇవ్వబడుతాయి.
సొంత అడ్రసు వ్రాయబడి తగినన్ని పోస్టుబిళ్ళలు అతికించబడిన 9"×4" సైజు కవరును గూడూరులోని మైనింగ్ ఇన్‌స్టిట్యూట్ స్పెషలాఫీసరుకుపంపితే దరఖాస్తుఫారాలు, ప్రాస్పెక్టస్ పొందవచ్చు.
సరిగా పూర్తిచేయబడిన దరఖాస్తుఫారాలు గూడూరులోని మైనింగ్ ఇన్‌స్టిట్యూట్ స్పెషలాఫీసరు చిరునామాకు 25-7-1959 లోగా చేరాలి.
సి. వి. డి. మూర్తి
సాంకేతిక విద్యాశాఖ డైరెక్టర్; ఆంధ్రప్రదేశ్ హై. (ద)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
చిట్ టెండరు నోటీసు
ఈ దిగువ కట్టడపు పనులు చేయుటకై రిజిస్టరైన కంట్రాక్టర్లు ప్రసిద్ధివహించిన సంస్థలవద్దనుండి సీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి టెండర్లు ప్రతిదానికి నియమితమైన తేదీలలో సాయంత్రము 3-0 గంటల వరకు హైదరాబాద్ ప్రధానకార్యస్థానంగాగల మెదకుసర్కిల్ పి. డబ్ల్యు. డి సూపరింటెండింగ్ ఇంజనీరుగారిచే స్వీకరించబడును.
అదేరోజు సాయంత్రము 3-30 గంటలకు టెండర్లు తెరవబడును. టెండరుదార్లు అధికారప్రతినిధులు హాజరగుటకు అనుమతింపబడుదురు.

| వ.నెం. | పనుల పేర్లు | కంట్రాక్టు పద్ధతి | బయానా ధనం మొత్తం